ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
శనివారం 4 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 17 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**కీలక బిల్లులకు కేంద్రం సిద్ధం**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 20 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ఆగస్టు 13 వరకు దాదాపు మూడు వారాల పాటు జరిగే ఈ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ పోరు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**- న్యూఢిల్లీ, జులై 3 (సింగిడి)**



2



## పాకిస్థాన్‌లో లోయలో పడ్డ బస్సు

40 మంది ప్రయాణికుల దుర్మరణం

2

# బదిలీల భారం... హోంగార్డులకేది తీరం?

## వెంటనే రద్దుచేసి, వేధింపులు ఆపాలి: కౌశిక్ రెడ్డి

***"ఇంట గెలిచి రచ్చ గెలవాలి" అంటారు... కానీ ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న హోంగార్డులే నేడు తమ సమస్యలతో పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. "కష్టపడిన వాడికి కడుపు నిండాలి... కష్టమే మిగలకూడదు" అనే మాటలను గుర్తు చేసేలా హోంగార్డుల బదిలీల వ్యవహారం తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. స్వల్ప వేతనంతో కుటుంబాలను పోషిస్తున్న హోంగార్డులను వందల కిలోమీటర్ల దూర ప్రాంతాలకు బదిలీ చేయడం, వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందిస్తూ, హోంగార్డులపై జరుగుతున్న అన్యాయానికి చెక్ పెట్టాలని, బదిలీలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ డీజీపీని కోరారు. అక్రమ వసూళ్ల ఆరోపణలతో పాటు హోంగార్డులపై వస్తున్న ఒత్తిళ్లన్నింటిపైనా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.***

*– స్పెషల్ కరస్పాండెంట్ (సింగిడి)*

### న్యాయం చేయాలని డీజీపీకి విజ్ఞప్తి

### సొంత జిల్లాల్లోనే పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్

**16 వేల మందిపై ప్రభావం..**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 వేల మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తుండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే దాదాపు 1,100 మంది సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ వేతనంతో కుటుంబాలను పోషిస్తున్న హోంగార్డులను వందల కిలోమీటర్ల దూర ప్రాంతాలకు బదిలీ చేయడం వల్ల తీవ్ర ఆర్థిక, కుటుంబ సమస్యలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**రూ.30 వేల జీతంతో వందల కిలోమీటర్ల ప్రయాణం ఎలా..?**

నెలకు సుమారు రూ.30 వేల వేతనం పొందే హోంగార్డులు ప్రతిరోజూ దూర ప్రాంతాలకు ప్రయాణించడం సాధ్యంకాదని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చులు, కుటుంబ బాధ్యతలు, విధుల ఒత్తిడి కలిసి హోంగార్డుల జీవనాన్ని మరింత భారంగా మారుస్తున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బదిలీల నిర్ణయాలను మానవీయ కోణంలో పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

**హుజూరాబాద్ నుంచి వేములవాడ.. మంథని నుంచి సిరిసిల్ల వరకు బదిలీలు**

హుజూరాబాద్, వేములవాడ, మంథని, సిరిసిల్ల వంటి ప్రాంతాల మధ్య తరచూ హోంగార్డులను బదిలీ చేయడం వల్ల వారి వ్యక్తిగత జీవితం అస్తవ్యస్తమవుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. సొంత ప్రాంతాలకు దూరంగా విధులు నిర్వహించడం వల్ల కుటుంబ సభ్యులకు సమయం కేటాయించలేకపోతున్నారని, చిన్నపిల్లల చదువులు, కుటుంబ పోషణపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు.



**ప్రతిపక్ష నేతలను కలిశారనే పేరుతో ఒత్తిళ్లు..?**

కొంతమంది హోంగార్డులను ప్రతిపక్ష నాయకులను కలిశారనే కారణంతో బెదిరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని కౌశిక్ రెడ్డి అన్నారు. వారి వ్యక్తిగత వివరాలను సేకరించాలని ఒత్తిడి తీసుకువస్తున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు.

**అక్రమ వసూళ్ల ఆరోపణలపై విచారణ జరపాలి...**

గతంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హోంగార్డుల నుంచి అక్రమ వసూళ్లు జరిగాయని అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆ ఆరోపణలపై ఇప్పటివరకు సమగ్ర విచారణ జరగలేదని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు.

**సొంత జిల్లాల్లోనే పోస్టింగ్ ఇవ్వాలి...**

హోంగార్డులను వీలైనంత వరకు వారి సొంత జిల్లాల్లో లేదా కొత్త జిల్లాల పరిధిలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేసి న్యాయం చేయాలని డీజీపీని కోరారు.

**డీజీపీ జోక్యం చేసుకోవాలని డిమాండ్...**

హోంగార్డులు రాష్ట్ర పోలీసు వ్యవస్థలో కీలక భాగమని, వారి సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. బదిలీల వ్యవహారంపై తక్షణమే సమీక్ష నిర్వహించి, వేధింపులకు ముగింపు పలికి హోంగార్డులకు న్యాయం జరిగేలా తెలంగాణ డీజీపీ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఆగని అప్పుల లొల్లి

### రూ.8.21 లక్షల కోట్లు అప్పులు చేసింది మీరు కాదా?

కేసీఆర్, హరీశ్‌రావులకు భట్టి కౌంటర్ ఎటాక్

**బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయన్న భట్టి విక్రమార్క**

**చేసిన అప్పులను తక్కువ చేసి చూపించేందుకు**

**కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్య.. బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాజీ మంత్రి హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**- హైదరాబాద్, జులై 3 (సింగిడి)**

2

## బిఆర్ఎస్ హయాం అప్పులపై తప్పుడు ప్రచారం

**తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న రుణాలు రూ.4.17 లక్షల కోట్లే**

**మంత్రి జూపల్లి కృష్ణారావుకు హరీష్ రావు లేఖ**



## ప్రెస్‌క్లబ్‌కు జూపల్లి

**సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే వచ్చానని వెల్లడి**

**అబద్ధాల లేఖలతో ప్రచారం చేస్తున్న హరీష్ రావు**

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి**

2


## 5 ఎకరాల వరకు రైతుభరోసా నిధులు విడుదల



2

రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రజా ప్రభుత్వం తీపి కబురు అందించింది. యాసంగి/ వానకాలం పెట్టుబడి సాయానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిధులను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా తాజాగా 5 ఎకరాల లోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.

**-హైదరాబాద్, జులై 3 (సింగిడి)**



## బంగాళాఖాతంలో అల్పపీడనం

**రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు!**

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

2

## 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయండి

### సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ

2



**హైదరాబాద్, జులై 3 (సింగిడి)**

రాష్ట్రంలోని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగార్థుల తరఫున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. పోలీస్ ఉద్యోగాలకు పోటీ పడే యువత ఎక్కువ శాతం పేద, మధ్యతరగతి గ్రామీణ వర్గాలేనని తెలిపారు.రేయింబవళ్లు కష్టపడి పోటీలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లవద్దని సూచించారు.నీళ్లు, నిధులు, నియామకాలు అన్నదే తెలంగాణ ఉద్యమ నినాదమని పేర్కొన్నారు. నియామకాల విషయంలో కాంగ్రెస్ తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆరోపించారు.17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయని ప్రభుత్వమే చెప్పినా ఇప్పటిదాకా భర్తీ మాత్రం చేయడం లేదని,వేలాది పోలీస్ ఉద్యోగాలు వేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పలుమార్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల నటన అద్భుతం

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా

**హైదరాబాద్, జులై 3 (సింగిడి)**

కాంగ్రెస్, భారాస నేతల నటన అద్భుతంగా ఉందని, బిగ్‌బాస్ షోను తలపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజరు గురువారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

2



## రాజధానికి అమరావతి నేల పనికిరాదు

### సజ్జల సంచలన వ్యాఖ్యలు

ఏపీ రాజధానిపై మళ్లీ కన్ఫ్యూజన్ నెలకొంది. కూటమి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా చట్టబద్ధత చేసి అభివృద్ధి చేస్తోంది. కానీ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మాత్రం గందరగోళ కామెంట్స్ చేస్తున్నారు. తొలుత మూడు రాజధానులు అని, ఆ తర్వాత మావిగన్ అని, తాజాగా విజయవాడ అంటూ స్టేట్ మెంట్లు ఇచ్చారు. దీంతో ప్రజల్లో అమరావతిపై ఆందోళన నెలకొంది.


**- విజయవాడ, జులై 3 (సింగిడి)**

## పాక్‌కు భారత్ హెచ్చరిక

**ఉగ్రవాదం వదిలిపెట్టే వరకు సింధు జలాలు వదిలేదే లేదు**

**అంతర్జాతీయ చట్టాల సాకు చూపొద్దన్న భారత్**

సింధు జలాల ఒప్పందంపై పాకిస్తాన్ మంత్రులు చేస్తున్న హెచ్చరికలకు భారతదేశం దీటుగా సమాధానమిచ్చింది. సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ఎగదోయడం, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం పూర్తిగా మానుకొనే వరకు సింధు జలాల నిలిపివేత కొనసాగుతుందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. **- న్యూఢిల్లీ, జులై 3 (సింగిడి)**



2

# రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా

### స్టీల్ స్టేట్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం


- జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ కు శ్రీకారం
- సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మాణం
- సీమలో పారాల్సింది రక్తం కాదు..నీళ్లు
- మావిగన్, విజయవాడ..రేపు మరేంటో
- జగన్ తీరుపై పరోక్షంగా విమర్శలు
- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

2

**అమరావతి, జూలై 3 (సింగిడి)**

ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త పారిశ్రామిక హబ్‌గా, ముఖ్యంగా 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత విజయనగరం జిల్లాలోని జిందాల్ పారిశ్రామిక పార్కును వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు.





## అయోధ్య చోరీపై ఆర్ఎస్ఎస్ ఆందోళన

**దోషులను కఠినంగా శిక్షించాల్సిందే**

**హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని వదలరాదు**

**ఈ ఘటనతో హిందూ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదు**

**విచారం వ్యక్తం చేసిన ఆర్ఎస్ఎస్ ప్రతినిధి దత్తాత్రేయ హోసబలే**

2

## స్వాధీనం చేసుకున్న విమానం వేలం

### దేశంలో తొలిసారిగా ఈడీ సంచలన నిర్ణయం

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
4 జులై 2026



## రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా

కేవలం విశాఖపట్నం మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతాన్ని కూడా 'ఉక్కుసీమ'గా మారుస్తామని హామీ ఇచ్చారు. గతంలో స్టీల్ ప్లాంట్ పేరుతో కొందరు ఐరన్ ఓర్‌ను దోచుకుంటూ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకువచ్చామని అన్నారు. అంతేకాదు స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకే ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. ఇప్పటివరకూ అక్కడ 19 లక్షల కార్లు తయారయ్యాయని గుర్తుచేశారు. రాయలసీమకు ఎవరి వల్ల నష్టం జరిగింది, ఎవరి హయాంలో మంచి జరిగిందో ప్రజలు చరిత్రను ఒకసారి గుర్తుచేసు కోవాలని కోరారు. స్టీల్ ఎం-లాంట్ ఏర్పాటుతో రాయలసీమ చరిత్రలో నవశకం మొదలైంది. రాయలసీమ బిడ్డగా అభివృద్ధి చేసి చూపెడతా. రాయలసీమ అంటే కరవు నేల కాదు జలకళ కాబోతోందన్నారు. ఈ ప్రాంతం హార్టికల్చర్‌హబ్‌గా మారిపోయింది. విధ్వంస పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి మళ్లీ ప్రాణం పోస్తున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలతో రాయలసీమ బిజీగా మారింది. రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ అని చూపిస్తున్నాం. ఇంకా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సజ్జన్ జిందాల్ సిద్ధంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో సీమకు అన్నీ మంచి రోజులే. రాయలసీమలో ఏర్పాటు చేస్తామని ముందే మాట ఇచ్చాం. గతంలో మోసపూరిత శంకుస్థాపనలు చూశాం. 2019 డిసెంబరులో ఒకసారి, 2023లో రెండోసారి భూమిపూజ చేశారు. తట్ట మట్టి అయినా తీశారా.. చిన్న భవనమైనా కట్టారా అడ్డంకులన్నీ తొలగించుకొని వచ్చాం, 1100 ఎకరాల భూమి ఇచ్చాం. రెండు స్టేజీల్లో రెండు మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగనుంది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ప్లాంట్‌తో ఏపీ.. ఉక్కు రాష్ట్రంగా తయారవుతుంది. విశాఖ మాత్రమే కాదు.. రాయలసీమ కూడా ఉక్కుకు కేంద్రమవుతోందని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఒకప్పుడు రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ సంస్కృతిని అంతం చేశామని, సీమలో పారాల్సింది రక్తం కాదు.. సాగునీరు. ఫ్యాక్షనిజం పోయినప్పటికీ, నేరాలు చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం దురదృష్టకరం అన్నారు. విధ్వంసమే అజెండాగా పెట్టుకున్న ఒక వ్యక్తి రాష్ట్రానికి ఏం చేయగలరు. 2014లో అమరావతిని రాజధానిగా అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు, అయితే అధికారంలోకి వచ్చాక.. మూడు రాజధానులంటూ నవ్వులపాలు చేశారు. మావిగన్, విజయవాడ అంటూ మతిస్థిమితం లేని వ్యక్తిలా మాట్లాడుతున్నారు. రేపు ఇంకేమంటారో తెలియని పరిస్థితి. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. రాష్ట్రంలో రౌడీ మూకలు, గంజాయి బ్యాచ్‌లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోంది. ఇలాంటి అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం.' అని సీఎం తెలిపారు.

## 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయండి

బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి హామీ ఇవ్వకున్నా 47 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని,2,32,000 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫై చేసి 1,60,000 కు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడించారు. ఎన్నికల ముందు యువతకు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి మోసం చేస్తున్నదని విమర్శించారు.అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయినా ఉద్యోగాలు వేయడం లేదని,సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ అని చెప్పి దారుణంగా మోసానికి పాల్పడిందని వివరించారు.కేవలం 17 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇప్పటిదాకా కాంగ్రెస్ ఇచ్చిందని అన్నారు.రాష్ట్రంలోని యువత కాంగ్రెస్ సర్కార్ తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని,వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేఖలో డిమాండ్ చేశారు.

## 5 ఎకరాల వరకు రైతుభరోసా నిధులు విడుదల

రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమం వరుసగా నాలుగో రోజుకు చేరింది. తక్కువ భూమి ఉన్న రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, విడతల వారీగా అకౌంట్లలో డబ్బులు జమ చేసే ప్రక్రియను వ్యవసాయ, ఆర్థిక శాఖలు ముమ్మరం చేశాయి. మొదటి రోజు ఒకటి, రెండు ఎకరాల లోపు ఉన్న రైతులతో ప్రారంభమైన ఈ ప్రక్రియ.. నిరంతరాయంగా సాగుతూ నేడు 5 ఎకరాల పరిమితి వరకు ఉన్న రైతులందరికీ వర్తింపజేశారు. నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకే (DBT ద్వారా) నగదు జమ అవుతుండటంతో రైతుల మొబైల్‌కు మెసేజ్‌లు వస్తున్నాయి.

**సకాలంలో పెట్టుబడి సాయం..**

వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరుణంలో, సకాలంలో పెట్టుబడి సాయం అందడంపై రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో లాగా కాకుండా, ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా. నేరుగా తమ అకౌంట్లలోకే డబ్బులు రావడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం.. ఇచ్చిన మాట ప్రకారం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మిగిలిన రైతులకు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా రాబోయే రోజుల్లో నిధులు జమ అయ్యేలా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని సచివాలయ వర్గాలు వెల్లడించాయి.

## రాజధానికి అమరావతి నేల పనికిరాదు

ఇదిలా ఉంటే ఆ పార్టీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలను మరింత పెంచాయి. రాజధానికి అమరావతి నేల పనికిరాదంటూ సజ్జల సంచలన వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఖర్చుపెట్టాల్సిన చోట రూ.10 రూపాయలు పెడుతున్నారని ఆరోపించారు. రాజధాని త్వరగా పూర్తి కావడం చంద్రబాబుకు ఇష్టం లేదని విమర్శించారు. రాజధాని అమరావతి పేరు చెప్పి ఎన్ని కోట్లైనా దోచుకోవచ్చన్నారు. ఈ దోపిడీపై విమర్శలు చేస్తున్నారనే జగన్‌పై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కుంభకోణాలకు చంద్రబాబు బ్లూప్రింట్ రూపొందించారని ఎద్దేవా చేశారు. ఏమాత్రం స్పృహ ఉన్నా రాజధానిపై ఈ విధంగా ఖర్చు చేయరన్నారు. అమరావతిలో 10% నిధులతో మావిగన్ అభివృద్ధి చేయొచ్చని సజ్జల స్పష్టం చేశారు.

**రూ.47వేల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం**

కానీ అమరావతి పేరుతో ఇప్పటికే రూ.47వేల కోట్లు అప్పు తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. ఇదే డబ్బులతో రాష్ట్రంలో అనేక పనులు చేయొచ్చని సలహా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండేళ్లవుతోందని, మొత్తం ఇప్పటివరకూ రూ.3లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని ఆరోపించారు. కానీ భూములివ్వని రైతులను మాత్రం ఇంకా ఇబ్బంది పెడుతూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. రైతులకు ఇవ్వాల్సిన భూముల చుట్టూ గుంతలు తవ్విస్తున్నారని ఆరోపించారు. రైతుల పట్ల సీఎం చంద్రబాబు సినిమాల్లో విలన్‌లా వ్యవహరిస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు.

# ఆగని అప్పుల లొల్లి

తాము చేసిన అప్పులను, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ ప్రజా ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు సంక్షోభంలోకి నెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు సింగరేణి ప్రాంతాల్లో తిరుగుతూ మళ్లీ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. సింగరేణి నుంచి కేజీ బొగ్గు కూడా బయటకు వెళ్లే అవకాశం లేదని చెప్తూనే గతంలో జరిగిన బొగ్గు మాయం ఆరోపణలపై తాము సీరియస్‌గా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.బీఆర్ఎస్ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు : వివిధ మార్గాల ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని భట్టి విక్రమార్క అన్నారు. బుకాయింపులు, అసత్యలతో ఎన్నాళ్లు మోసం చేస్తారని మండిపడ్డారు. ఈ అప్పులపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని వెనక్కి తగ్గామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక, వడ్డీతో కలిపి రూ.2.08 లక్షల కోట్లను చెల్లించామన్నారు. 10 వడ్డీకి కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అప్పులు తెచ్చారన్నారు. వడ్డీల భారాన్ని తగ్గించేందుకు తాము అనేక చర్యలు చేపట్టినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కట్టాల్సిన వడ్డీని రూ.34 వేల కోట్ల నుంచి రూ.11 వేల కోట్లకు తగ్గించామన్నారు. రోడ్డుపై నిలబడి అడ్డగోలుగా రోజూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారన్నారు. సింగరేణి కోల్ బ్లాక్‌లను పెంచేందుకు చిన్న ప్రయత్నమైనా చేశారా అని భట్టి ప్రశ్నించారు.

అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను కేటీఆర్, హరీశ్‌రావులు తక్కువ చేసి చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. హరీశ్‌రావు మంత్రిగా చేశాననే విషయం మర్చిపోయి అనేక విషయాలపై అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. వారు చెప్పే అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. నిశ్శబ్దంగా ఉంటే వ్యవస్థలకు నష్టం చేసిన వాళ్లమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అబద్ధాల పునాదులపై పదేళ్లపాటు పాలన చేశారన్నారు. ఆ పార్టీ నేతలు కావాలని పదేపదే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఆ పార్టీ వారు అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కేసీఆర్ మాట్లాడాలని ఆయన సవాల్ విసిరారు. అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.

"హాస్టల్ పిల్లలకు క్వాలిటీ వస్తువులు ఇవ్వాలనే టెండర్లు




పిలిచాం. రూ.1,142 కోట్లకు టెండర్లు పిలిస్తే రూ.2 వేల కోట్ల అవినీతి అంటున్నారు. మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా. పదేళ్లపాటు దోపిడీ చేసింది ఎవరు కేసీఆర్ కాదా? రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేసీఆరే బయటకు వచ్చి మాట్లాడాలి. బాధ్యతగా పనిచేస్తున్న మంత్రులపై అభాండాలు సరికాదు. ఎవరి స్థాయి ఏమిటో వారు పోషించే పాత్రతో తెలుస్తుంది. మీరు చేసిన అప్పులు తీర్చేది కాళేశ్వరం కార్పొరేషనా, ప్రభుత్వమా. కీలక విషయాలపై కేసీఆర్ మాట్లాడాలి.. కేటీఆర్, హరీశ్‌రావు కాదు. మీరు చేసిన అప్పులు రాష్ట్రానికి పెనుభారంగా మారాయి"– భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి సింగరేణి బొగ్గు ఆరోపణలపై విచారణకు ఆదేశం : సింగరేణికి నష్టం కలిగించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. కోల్‌బ్లాక్‌లు తెచ్చుకునేందుకు కేంద్రంతో మాట్లాడుతున్నామన్న ఆయన సింగరేణి నుంచి కేజీ బొగ్గు కూడా బయటకు వెళ్లేందుకు అవకాశం లేదన్నారు. సింగరేణిపై కావాలనే బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణికి కొత్త బ్లాకలు రాకుండా అడ్డుకున్నది కేటీఆర్, హరీశ్‌రావులేనని భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణిలో బొగ్గుమాయమైందని కేటీఆర్, హరీశ్‌రావులు చేసిన ఆరోపణలపై స్పందించిన భట్టి విక్రమార్క వాటిపై విచారించాలని ఆ సంస్థ విజిలెన్స్ డైరెక్టర్‌ను ఆదేశించారు. సింగరేణికి నష్టం కలిగిస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలేనని ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ హయాం అప్పులపై తప్పుడు ప్రచారం

**హైదరాబాద్, జులై 3 (సింగిడి)**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు... ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్‌ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్‌రావు, ఇకనైనా అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

## ప్రెస్‌క్లబ్‌కు జూపల్లి

**హైదరాబాద్, జులై 3 (సింగిడి)**

తెలంగాణ అప్పులపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు సాయంత్రం ప్రెస్‌క్లబ్‌కు వచ్చారు. శుక్రవారం ఉదయం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు ఆయన సవాల్ విసిరారు. సాయంత్రం 5 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానని చెప్పారు. ఈ మేరకు మంత్రి జూపల్లి శుక్రవారం సాయంత్రం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే ప్రెస్‌క్లబ్‌కు వచ్చానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. తాను వెనుకడుగు వేసి పారిపోయే వ్యక్తిని కానన్నారు.. 'కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు 4 పేజీల చొప్పున లేఖలు రాశా. ముగ్గురికీ వాట్సాప్‌లోనూ ఆధారాలతో లేఖలు పంపించా. రూ.4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ పంపారు. రూ.8.21 లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా. పారిపోవడం మా ఇంటావంటా లేదు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. లేఖలో తాను ప్రస్తావించినవి అబద్ధాలని నిరూపించ గలరా అని మంత్రి ప్రశ్నించారు. తాను చెప్పినవి అబద్ధాలైతే రాజీనామాకు సిద్ధం అంటూ పునరుద్ఘాటించారు. హరీశ్‌రావు సొల్లు పురాణం చెబుతున్నారు. నా ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్నారు. నేను అడిగింది ఏంటి హరీశ్ చెప్పిందేంటి అని నిలదీసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కోసం 3 కుర్చీలు వేశాం. హరీశ్‌రావు రాసిన లేఖలో ఏమీ లేదు. ఇప్పటికైనా విలువలతో బతకండి' అని అన్నారు. కాగా, చర్చకు రావాలని పిలిచి పోలీసులతో అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు



## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

ఈ సమావేశాల్లో మొత్తం 19 సార్లు సభలు నిర్వహించే అవకాశముందని సమాచారం. అయితే తుది నిర్ణయాన్ని పార్లమెంటరీ వ్యవహారాలపై కేబినెట్ కమిటీ (CCPA) తీసుకోవాల్సి ఉంది.సాధారణంగా వర్షాకాల, శీతాకాల సమావేశాలు నాలుగు వారాల పాటు కొనసాగుతూ 20 సమావేశాలు జరుగుతాయి.అయితే గతంలో తక్కువ రోజుల పాటు సమావేశాలు నిర్వహించిన సందర్భాలు కూడా ఉన్నాయి.తిరుగుబాటు ఎంపీలకు లోక్‌సభలో కూర్చునే స్థానాల కేటాయింపుపైనా నిర్ణయంఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాల తర్వాత ఈ సమావేశాలు జరగనున్నాయి.మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (యూబీటీ) పార్టీల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు కూడా సమావేశాల్లో ప్రభావం చూపే అవకాశముంది.టీఎంసీకి చెందిన 20 మంది, శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు తమను ప్రత్యేక గ్రూపులుగా గుర్తించాలని చేసిన విజ్ఞప్తిపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.అలాగే తిరుగుబాటు ఎంపీలకు లోక్‌సభలో కూర్చునే స్థానాల కేటాయింపుపైనా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.రాజ్యసభలో కొత్తగా ఎన్నికైన, తిరిగి ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికార ఎన్డీయే కూటమి బలం మరింత పెరిగింది.

**సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉన్న కీలక బిల్లులు**

ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక చట్టాలను ముందుకు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.ముఖ్యంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను మరోసారి ప్రవేశపెట్టే అవకాశం ఉందని సమాచారం.మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్)కు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కొన్ని మార్పులతో తిరిగి ప్రవేశపెట్టే అవకాశముంది.ఈ సవరణల్లో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల సభ్యుల సంఖ్యను 50 శాతం వరకు పెంచే ప్రతిపాదన ఉండొచ్చని తెలుస్తోంది.అలాగే 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' (వన్ నేషన్, వన్ ఎలక్షన్) బిల్లుకు సంబంధించిన కమిటీ గడువు పొడిగింపుపై కూడా ప్రభుత్వం ముందడుగు వేసే అవకాశం ఉంది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (FCRA)కు సంబంధించిన సవరణలు కూడా ఈ సమావేశాల్లో వచ్చే అవకాశముంది. వీటితో పాటు 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' బిల్లు, యాంటీ డోపింగ్ సంస్కరణలు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు, కార్పొరేట్ చట్ట సంస్కరణలు, సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్ వంటి బిల్లులను కూడా ఆమోదానికి తీసుకురావచ్చని సమాచారం. ఇక ప్రతిపక్షాలు నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, అయోధ్య రామాలయంలో విరాళాల దొంగతనం జరిగిందనే ఆరోపణలు, పెట్రోల్–డీజిల్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని భావిస్తున్నాయి. దీంతో ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రాజకీయంగా అత్యంత ఉత్కంఠభరితంగా సాగనున్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## పాకిస్థాన్‌లో లోయలో పడ్డ బస్సు

### 40 మంది ప్రయాణికుల దుర్మరణం

**ఇస్లామాబాద్,జూలై 3 (సింగిడి):**

పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు.. లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 40 మంది ప్రయాణికులు మరణించారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో షేరానీ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న షేరానీ జిల్లా ఉన్నతాధికారులు, వైద్యులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం ఝోబ్‌లోని ట్రామా సెంటర్‌కు తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇదీ కూడా ఒకటని అధికారులు తెలిపారు. సాంకేతిక లోపంతో ఓ బస్సు ఆగిపోయిందని, దీంతో అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని అధికారులు చెప్పారు. దీంతో బస్సు ప్రయాణికులతో నిండిపోయిందన్నారు. ఈ ప్రమాదం జరిగిన బస్సు.. 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరిందని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభమైందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం

ప్రజలు మీ నాటకాలు చూసి నవ్వుకుంటున్నారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే రెండు పార్టీలూ అర్హత సాధిస్తాయని అన్నారు. గురుకులాల టెండర్లు, తెలంగాణ అపులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రండి. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆధ్వర్యంలో తేదీ, సమయం, వేదిక నిర్ణయిస్తాం. కాంగ్రెస్, భారాస పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం సిద్ధం. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని సంజరు అన్నారు.

## అయోధ్య చోరీపై ఆర్ఎస్ఎస్ ఆందోళన

**న్యూఢిల్లీ,జూలై3 (సింగిడి):**

అయోధ్య రామ మందిర విరాళాల చోరీ ఘటనపై రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆర్ఎసెస్ ఆందోళన వ్యక్తం చేసింది. రాముడి విరాళాలను దొంగిలించడం తమను తీవ్రంగా బాధిస్తోందని ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే విచారం వ్యక్తం చేశారు. తరతరాలుగా భక్తుల త్యాగాలు, అంకితభావం కారణంగా శ్రీరామ జన్మభూమిలోని ఈ భారీ ఆలయం రూపుదిద్దు కుందన్నారు. ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి, ఆలయ నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాలని హోసబలే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌ను కోరారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్నందున నిందితులకు శిక్షపడే వరకు సంయమనం పాటించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రామమందిర విరాళాల దుర్వినియోగం కేసు



నేపథ్యంలో రాజీనామా చేసిన అయోధ్య ఆలయ ప్రధాన కార్యదర్శి చంపత్ రారు, ట్రస్టీ అనిల్ మిశ్రాలకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ షో-కాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆలయ అధికారుల మధ్య జులై 6న జరగనున్న కీలక సమావేశంలో ఈ చర్యలు తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విరాళాల అవకతవకలకు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని వారిని కోరనున్నట్లు తెలిపాయి. దర్యాప్తు అనంతరం వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రామ్ మందిర్ విరాళాల వివాదంపై ఆర్ఎస్ఎస్ శుక్రవారం స్పందించింది. అయోధ్య హుండీల నుంచి డబ్బులు దొంగతనం చేయటంపై ఆర్ఎస్ఎస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ సంఘటన ఎంతో బాధ కలిగించిందని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ జనరల్ సెక్రటరీ దత్తాత్రేయ హొసబలే న్యూఢిల్లీ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో.. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఆలయ నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కోరారు. దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఘటన కోట్లాది మంది రామభక్తుల నమ్మకాన్ని, హిందూ సమాజం సెంటిమెంట్లను తీవ్రంగా గాయపరిచింది. ఈ ఘటన కారణంగా మేము తీవ్ర ఆవేదనకు, ఆగ్రహానికి గురయ్యాం. ఈ దురదృష్టకర సంఘటనను హిందూ వ్యతిరేక, దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థం కోసం వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. హిందూ సమాజంపై, సనాతన ధర్మంపై బురద జల్లడానికి ఈ వివాదాన్ని ఒక అస్త్రంగా మలచుకునే కుట్రలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఈ కష్టసమయంలో హిందూ సమాజమంతా ఎంతో ఓపికను, నిగ్రహాన్ని ప్రదర్శించాలి. ఎలాంటి తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా.. శత్రువుల కుట్రలను తిప్పికొట్టడానికి అందరూ ఐక్యమత్యంగా ఉండాలి. రామమందిరం ఎన్నో తరాల పోరాటాలు, కోట్లాది మంది త్యాగాల ఫలితంగా నిర్మితమైంది. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఆలయ ట్రస్ట్ పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం నాకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వాధీనం చేసుకున్న విమానం వేలం

### దేశంలో తొలిసారిగా ఇడి సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, జులై 3 (సింగిడి)**

దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800 విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. హాకర్ 800 విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన పక్రియ ద్వారా, పీఎంఎల్‌ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ-వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు. ఈ సొమ్మును బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నారు. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ అవ్వగా, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ తెలిపింది. అయితే.. ఈడీ స్వాధీనం చేసుకున్న విమానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో విక్రయించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఆస్తుల విక్రయ పక్రియలో పారదర్శకత, పోటీ వాతావరణం కల్పించడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ఈ విధానం ఉపయుక్తమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**హైదరాబాద్, జులై 3 (సింగిడి)**

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉన్నట్లు సూచించారు. "వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రాంతం ఏర్పడింది. ఇది సగటున 7.4 కి.మీ ఎత్తు వరకు ఉండి ఆ ఎత్తు పెరిగే కొద్ది ఇది నైరుతి దిక్కుకి వాలి ఉంది. దాని వల్ల ఉత్తర తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు , పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉంది. ఈసారి అల్పపీడనం ఏర్పడినట్లయితే ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. పలు జిల్లాలకు ఇవాళ భారీ వర్ష సూచన జారీ చేశాం. రేపు, ఎల్లుండి పలు జిల్లాలకు అతి భారీ వర్షాలు పడనున్నాయి. మొత్తంగా ఉత్తర తెలంగాణకు మూడు రోజుల వరకు భారీ, అతి భారీ వర్ష సూచన ఉంది" – శ్రీనివాస్ రావు, వాతావరణశాఖ అధికారి ఈ జిల్లాలకు అరెంజ్ అలర్ట్ : దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ తో పాటు నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అలాగే కామారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ బాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
4-7-2026







# అడవుల సంరక్షణ..
# ప్రతిపౌరుడి బాధ్యత

**పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలి**

**తెలంగాణ విశ్రాంత ప్రధాన అటవీ సంరక్షణ అధికారి ప్రశాంత్ కుమార్ జా**

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించాలంటే అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తేనే హరితభారత లక్ష్యం సాకారమ వుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, మహిళలు పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఆమనగల్లు, జులై 03 (సింగిడి):** భవిష్యత్ తరాలకు అడవులే జీవనాధారమని తెలంగాణ విశ్రాంత ప్రధాన అటవీ సంరక్షణ అధికారి ప్రశాంత్ జీవజాల మనుగడకు అడవులే మూలాధారమని, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో అటవీ సంపద కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ విశ్రాంత ప్రధాన అటవీ సంరక్షణ అధికారి ప్రశాంత్ కుమార్ జా అన్నారు. అడవులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి ఎర్త్ సెంటర్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన లియంగ్ ఎర్త్ లీడర్స్‌లి రెండు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలకు అటవీ నిర్మూలనే ప్రధాన కారణాల్లో ఒకటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీజీఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మనిషి మనుగడలో ప్రతిదశ లో ప్రకృతి సేవలు అవసరమని అందుకోసం ప్రకృతిని సంరక్షించాలని అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ అనుకూల జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు .రంగారెడ్డి జిల్లా డీఎస్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణను విద్యా వ్యవస్థలో భాగంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, చెట్ల సంరక్షణపై అవగాహన కల్పిస్తే సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ కార్యక్రమ ంలో పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, చెట్ల పెంపకం, వాతావరణ మార్పులు, సహజ వనరుల పరిరక్షణ వంటి అంశాలపై నిపుణులు వివిధ సెషన్ల ద్వారా శిక్షణ అందించబోతున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లాలోని ఎంపిక చేసిన 20 ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వైఈఎల్పీ రాష్ట్ర కో.ఆర్డినేటర్ యనాల వెంకట్ రెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రొఫెసర్ వసంతలక్ష్మి, వైఈఎల్పీ ఇంచార్జ్ రజనీకాంత్, సీజీఆర్ సభ్యులు నగేష్,శంకరయ్య,హనుమంత్,రవి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదులో ప్రజలు భాగస్వాములు అవ్వాలి

**జవహర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్**



**జవహర్‌నగర్, జులై 3 (సింగిడి):** ఓటర్ నమోదులో ప్రజలంతా భాగస్వాములు అవ్వాలని పారదర్శకతతో కూడిన జాబితా యే లక్ష్యంగా బిఆర్ఎస్ నాయకులు పనిచేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్ అన్నారు .ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ నగర్ లో పలు బూత్ లను పార్టీ కార్యకర్తలుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండలు ముదిరాజ్ మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియ ప్రభుత్వ అధికారులతో సవ్యంగా జరుగుతుందని జవహర్ నగర్ లోని ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరు నమోదు ప్రక్రియలో తమ పేరును నమోదు చేసుకొని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని దేశ ఔన్నత్యాన్ని కాపాడాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని ఆ వజ్రాయుధాన్ని ప్రజలు సక్రమంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు పరిఢమిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగన బాలరాజు పటేల్, వెంకటేష్, సోమయ్య, భాస్కర్, కిరణ్, మహిళా కమిటీ సభ్యులు బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




**అల్వాల్, జూలై 3 (సింగిడి):** డాక్టర్స్ డే సందర్భంగా నారాయణ హైస్కూల్, వెస్ట్ మారేడ్పల్లి శాఖలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.డా. అగర్వాల్ ఐ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య నిపుణులు పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణే మా ప్రథమ ప్రాధాన్యత అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు.

# ప్రవీణ్ కుమార్‌కు తొలగించిన భద్రతను పునరుద్ధరించాలి




**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 3 (సింగిడి):** మాజీ అదనపు డీజీపీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు గతంలో కల్పించిన భద్రతా ఏర్పాట్లను ప్రస్తుత ప్రభుత్వం తొలగించడం సరైన నిర్ణయం కాదని, వెంటనే ఆయనకు భద్రతను పునరుద్ధరించాలని సంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ చైతన్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇమ్మయ్య మాట్లాడుతూ, పోలీసు శాఖలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అహర్నిశలు ప్రజాసేవకు కృషి చేశారని, ఆయనకు ప్రాణహాని ఉందని గుర్తించిన అప్పటి ప్రభుత్వం బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు ప్రత్యేక భద్రత కల్పించిందన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భద్రతను తొలగించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. భవిష్యత్తులో ఆయనకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. వెంటనే గతంలో ఉన్న అన్ని భద్రతా వసతులను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మునిపల్లి మండల నాయకులు ఆనంద్ రావు, వట్‌పల్లి నాయకులు కేరూర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంగి సమగ్ర అభివృద్ధికి కృషి





**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రెండు కోట్ల 37 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పటాన్చెరు, జూలై 03 (సింగిడి):** ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని.. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 37 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, అంతర్గత మురుగు నీటి కాలువలు, బోర్ వెల్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముత్తంగి డివిజన్ ను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనుల కోసం దశలవారీగా నిధులు కేటాయిస్తూ నిర్దేశిత గడువుగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్, సందీప్, ఆబీద్, రామకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**రేగోడు, జులై 3 (సింగిడి):** ఇందిరమ్మ ఇల్లును ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా శుక్రవారం రేగోడు మండలం దోసపల్లి లో లబ్ధిదారుడు నర్సింలు ఇందిరమ్మ ఇల్లు ను పిసిసి సభ్యులు మున్నూరు కిషన్,మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మండల యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ ఆనందం,కార్యదర్శి రాజు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# టీవీఆర్ విద్యార్థులకు అవగాహన సదస్సు






**కుత్బుల్లాపూర్, జులై 3 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హై స్కూల్ లో 9వ, 10వ తరగతి చదువుతున్న టివిఆర్ విద్యాసంస్థల అన్ని బ్రాంచీలకు చెందిన విద్యార్థులకు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ మనస్తత్వవేత్త (సైకాలజిస్ట్), లైఫ్ కోచ్, మోటివేషనల్ స్పీకర్ "సంద్ర సుధీర్" చే విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించారు. టివిఆర్ (గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (విద్యాసంస్థలలో) సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ ఎస్ ఆర్ నాయక్ నగర్, బి పి ఎస్ ఒలంపియాడ్ చింతల్, బి పి ఎస్ రంగారెడ్డి నగర్ నగర్,టివిఆర్ గీతాంజలి, టి వి ఆర్ మోడల్ హై స్కూల్ అపురూపకాలనీ పాఠశాలల 10వ విద్యార్థులకు ఉదయం10:00 గం నుండి 12:00 గం వరకు , 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం 1: 00 గం నుండి 3:00 గం వరకు ప్రత్యేక అవగాహన (మోటివేషనల్) తరగతులు నిర్వహించి విద్యార్థులను చైతన్య పరిచారు. విద్యార్థులను చైతన్యపరచుటకు వారి అనుభవంతో విద్యార్థిని విద్యార్థులకు మానసిక వికాసం, మానవ విలువలు, జ్ఞాపకశక్తి పెంపొందించుకునే విధానం, విద్యార్థిగా ఆచరించే మెలకువలను వివరించారు. సమాజంలో గెలిచి, నిలిచి, సాధించాలి అంటే మనిషిగా మెదులుకోవలసిన మెలకువలను, చిన్నారుల మనసుకు హత్తుకునే విధంగా వివరించారు. టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి తరగతులను సంద్ర సుధీర్ మోటివేషనల్ తరగతులను పర్యవేక్షించారు. విద్యార్థులను చైతన్యపరిచిన సుధీర్‌ను టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణారెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించి కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 3 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. అందులో భాగంగా మహ్మద్ అజారుద్దీన్ - రూ.60వేలు, అనుగుల లావణ్య కు - రూ . 35వేలు, బి. సబన్న కు - రూ. 60వేలు, ఆడారి లక్ష్మి కి రూ. 25వేలు, ఎన్. విజయలక్ష్మి కి రూ. 60వేలు, ఎన్. విజయలక్ష్మి కి రూ. 15వేలు, నార్లకంటి తులసి రాణి కి రూ. 31వేల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి పత్రాలు మంజూరు కాగా శుక్రవారం బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కులం హనుమంత రెడ్డి బాధితులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ఓటు హక్కు సవరణలో పాల్గొనాలి



**అల్వాల్, జూలై 3 (సింగిడి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా టెంపుల్ అల్వాల్ డివిజన్లో బి ఎల్ ఓ లతో కలిసి ఓటర్ నమోదు పత్రాలను అందజేశారు వాటిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులో గా సమర్పించాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోట లక్ష్మీకాంతరెడ్డి, సూర్యకిరణ్ దేవేందర్, పాల్గొన్నారు.

# ఓటర్లంతా 'ఎన్యుమరేషన్'ను సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూలై 03 (సింగిడి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్-45లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెంబర్లు 8, 10, మరియు 145లను ఆయన స్వయంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పుల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి బి ఎల్ ఓ లకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు సీఈఓ మాట్లాడుతూ, ఈ ప్రత్యేక ఎస్ఐఆర్ జూలై నెల 24వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి, అలాగే కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న బి.ఎల్.ఓల వద్ద ఎన్యూమరేషన్ ఫారాలు ముందే తీసుకుని, వాటిని పూర్తిగా భర్తీ చేసి సకాలంలో తిరిగి వారికే అందజేయాలని ఓటర్లకు సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో నార్సింగి సర్కిల్-45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దేవేందర్, ఎన్నికల విభాగం సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

**అభివృద్ధి పనులపై హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే**



**అల్వాల్, జూలై 3 (సింగిడి):** మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలే లక్ష్యంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హైడ్రా కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపైవినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అల్వాల్‌లో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన గ్రామకంఠం భూమిపై కొనసాగుతున్న కోర్టుస్టేఅంశాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, ప్రజల భద్రత దృష్ట్యా ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామకంఠం ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అల్వాల్ జొన్నబండ పరిధిలోని యూఎల్సీ భూములు, సర్వే నంబర్లు 582, 583లోని 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అదే ప్రాంతంలో నివసిస్తున్న వడ్డెర, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలకు జారీ అవుతున్న నోటీసుల అంశాన్ని కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, నిరుపేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, అభివృద్ధి పనుల వేగవంతమైన అమలే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సమర్పించిన వినతులపై హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

# నల్లేరుతో ఆరోగ్యం

## నల్లేరు కాడల పచ్చడి.. ఇలా చేస్తే అద్భుత:.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా..



**నల్లేరు కాడల పచ్చడి "వెల్వెట్ గ్రేప్ చట్నీ" లేదా తమిళంలో "పిరండై సట్నీ" అని కూడా పిలువబడే ఈ వంటకం తెలుగు రాష్ట్రాలలోని సాంప్రదాయ వంటలలో ఒకటి. ఇది కేవలం రుచికి మాత్రమే కాకుండా, శరీరంలోని వాతాన్ని తగ్గించే సహా అనేక ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఈ పచ్చడిని ఇంట్లో తయారుచేయడం కొద్దిగా శ్రమతో కూడుకున్నప్పటికీ, దాని అద్భుతమైన రుచి, ఔషధ గుణాలు ఆ శ్రమను మరిపిస్తాయి. బయట మార్కెట్‌లో సులభంగా లభ్యం కాని ఈ పచ్చడిని ఇంట్లో ఓపికగా తయారుచేసుకోవడం ఎంతో ఉత్తమం.**



**తయారీ విధానం దశలవారీగా...**

1. నల్లేరు కాడల శుభ్రపరచడం:
నల్లేరు కాడల పచ్చడి తయారీలో మొదటి, అత్యంత ముఖ్యమైన దశ నల్లేరు కాడలను శుభ్రపరచడం. ఈ కాడలు వలిచేటప్పుడు చేతులకు దురద పెట్టే లక్షణం ఉంటుంది. దీనిని నివారించడానికి, కాడలను వలిచే ముందు చేతులకు నూనెను బాగా పట్టించుకోవాలి. కాడల పైభాగంలో ఉన్న పీచును చేతితో లేదా కత్తితో జాగ్రత్తగా తొలగించాలి. ఈ పీచు పూర్తిగా తొలగించడం చాలా ముఖ్యం. పీచు తీసిన తర్వాత, కాడలను ఉప్పు (కళ్ళుప్పు) కలిపిన నీటిలో రెండు నుండి మూడు సార్లు శుభ్రంగా కడగాలి. ఇది కాడలలో ఉండే దురద గుణాన్ని పూర్తిగా తొలగిస్తుంది. కడిగిన కాడలను చిల్లుల గిన్నెలో వేసి నీరు పూర్తిగా వడిగిపోయే వరకు పక్కన పెట్టుకోవాలి.

**2. దినుసుల వేయించడం:**
పచ్చడికి అవసరమైన కొన్ని దినుసులను వేయించుకోవాలి. ఒక పాన్‌లో కొద్దిగా వేరుశనగ నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడెక్కాక, ఒక గుప్పెడు పచ్చిశనగపప్పు, అర గుప్పెడు పొట్టు మినప్పప్పు (లేదా ఛాయ మినప్పప్పు), అర గుప్పెడు పచ్చి వేరుశనగ గుళ్ళు వేసి ముప్పావు భాగం వేగే వరకు వేయించాలి. అవి వేగిన తర్వాత, కొద్దిగా ధనియాలు, జీలకర్ర, ఇంగువ, ఎండుమిరపకాయలు వేసి మాడిపోకుండా దోరగా వేయించాలి. చివరగా, కొద్దిగా పచ్చి కొబ్బరి ముక్కలు వేసి ఒక్కసారి వేయించి వెంటనే దించేయాలి. కొబ్బరి ఎక్కువ వేగకుండా చూసుకోవాలి, ఒక సగటు వేడి తగిలితే చాలు. ఈ వేయించిన దినుసులను ఒక పళ్ళెంలోకి తీసుకుని చల్లారనివ్వాలి.

**3. నల్లేరు కాడలు,**



**కూరగాయలు మగ్గించడం:**
అదే పాత్రలో మరికొద్దిగా వేరుశనగ నూనె వేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత, ఒక ఉల్లిపాయ, ఒక టమాటా ముక్కలను వేసి పావు శాతం మగ్గించాలి. ఆ తర్వాత, శుభ్రం చేసి పెట్టుకున్న నల్లేరు కాడలు, తినగలిగే కారాన్ని బట్టి పచ్చిమిరపకాయలు వేసి బాగా మగ్గించాలి. ఈ మిశ్రమం 90% మగ్గిన తర్వాత, రుచికి సరిపడా ఉప్పు, కొద్దిగా పసుపు, పచ్చడికి సరిపడా చింతపండు వేసి కలపాలి. టమాటా వేయకపోతే చింతపండు కొద్దిగా ఎక్కువ వేసుకోవచ్చు. మూత పెట్టకుండా ఐదు నిమిషాల పాటు సన్నని మంటపై మగ్గనివ్వాలి. కావాలంటే, ఈ దశలో కొద్దిగా తెల్ల నువ్వులు, కొన్ని పచ్చి వెల్లుల్లి రెబ్బలు కూడా వేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని కూడా చల్లారనివ్వాలి.

**5. పోపు తయారీ:**
పోపు కోసం, ఒక చిన్న పాత్రలో నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడెక్కాక, ఆవాలు, పచ్చిశనగపప్పు, మినప్పప్పు, జీలకర్ర వేసి దోరగా వేయించాలి. అవి వేగిన తర్వాత, ఎండుమిరపకాయ ముక్కలు, కరివేపాకు వేసి వేయించాలి. చివరగా, కొద్దిగా తెల్ల నువ్వులు వేసి కలిపి వెంటనే దించేయాలి.



**4. రుబ్బడం:**
వేయించిన దినుసులు, మగ్గించిన నల్లేరు కాడల మిశ్రమం పూర్తిగా చల్లారిన తర్వాత, వాటిని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బేటప్పుడు నీళ్ళు ఎక్కువ పోయకుండా జాగ్రత్తపడాలి. అవసరమైతే కొద్దిగా నీళ్లు చుక్క చుక్కగా పోస్తూ గట్టిగా ఉండేలా రుబ్బుకోవాలి. పచ్చడి మరీ పల్చగా ఉండకూడదు.

**6. అంతిమ సమ్మేళనం:**
రుబ్బిన పచ్చడిని ఒక గిన్నెలోకి తీసుకుని, తయారుచేసి పెట్టుకున్న పోపును అందులో వేసి బాగా కలపాలి. ఇప్పుడు నల్లేరు కాడల పచ్చడి వడ్డించడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ పచ్చడి అన్నంతో పాటు ఇడ్లీ, దోసె, గారెలు, చపాతీలు, పూరీలు, రాగి సంకటి వంటి అనేక రకాల ఆహార పదార్థాలకు అద్భుతమైన రుచిని అందిస్తుంది. నల్లేరు కాడలు ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి అందిస్తూ, ప్రత్యేకమైన నువ్వుల రుచితో కూడిన ఈ పచ్చడి తిన్న కొద్దీ తినాలనిపించేలా చేస్తుంది.

హోటల్‌లో భోజనం చేసిన తర్వాత

## సోంపు తినకపోతే ఏమవుతుందో తెలుసా..?

**మనం హోటళ్లలో భోజనం ముగించగానే వెయిటర్లు ఒక చిన్న గిన్నెలో సోంపును తీసుకువస్తారు. చాలామంది దీనిని కేవలం రుచి కోసం మాత్రమే తింటారు. కానీ దీని వెనుక ఉన్న అసలు కారణాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. హోటళ్లలో లేదా శుభకార్యాల్లో భారీ భోజనం చేసిన తర్వాత సోంపు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ వేగవంతం అవ్వడమే కాకుండా, శరీరానికి అనేక పోషకాలు అందుతాయని ఆయుర్వేదం ఆధునిక శాస్త్రం చెబుతున్నాయి.**





**జీర్ణక్రియకు దివ్యౌషధం**

సోంపు గింజలలో సహజమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కడుపులో ఆహారం త్వరగా అరగడానికి అవసరమైన జీర్ణరసాల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ముఖ్యంగా మసాలాలు ఎక్కువగా ఉండే హోటల్ భోజనం తిన్నప్పుడు కలిగే అజీర్తి, గ్యాస్ మరియు కడుపు ఉబ్బరం వంటి సమస్యలను సోంపు సమర్థవంతంగా నివారిస్తుంది. తిన్న ఆహారం త్వరగా అరిగి, శరీరం తేలికగా మారేందుకు ఇది ఎంతో తోడ్పడుతుంది.

**దుర్వాసనకు చెక్ - శ్వాసలో తాజాదనం**
మనం భోజనం చేసిన తర్వాత నోటిలో బ్యాక్టీరియా పేరుకుపోయి దుర్వాసన వచ్చే అవకాశం ఉంటుంది. సోంపులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఆ క్రిములను నాశనం చేస్తాయి. ఇది లాలాజలం ఉత్పత్తిని పెంచి, నోటిని శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అందుకే భోజనం తర్వాత సోంపు తింటే శ్వాస ఎంతో తాజాగా మారుతుంది.

**అసిడిటీ గుండెల్లో మంట నుంచి ఉపశమనం**

నేటి కాలంలో అసిడిటీ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఆహారం తిన్న తర్వాత కొంత మందికి గుండెల్లో మంటగా అనిపిస్తుంది. సోంపు గింజలు శరీరంలోని పిత్త దోషాన్ని తగ్గించి, కడుపులో మంటను చల్లారుస్తాయి. క్రమం తప్పకుండా సోంపు తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యకు సహజసిద్ధమైన పరిష్కారం లభిస్తుంది.

**రక్తపోటు నియంత్రణ కంటి చూపు**

సోంపులో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులోని విటమిన్-ఏ కంటి చూపును మెరుగుపంచడానికి ఒక కీలక పోషకంగా పనిచేస్తుంది. అంతేకాకుండా, సోంపు రక్తాన్ని శుద్ధి చేసి, శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీనివల్ల చర్మం కూడా సహజమైన మెరుపును సంతరించుకుంటుంది.

# చర్మంపై ముడతలా..

## ఈ టిప్స్ ఫాలో అయిపోండి .. హీరోయిన్‌లా మెరిసిపోతారు

**చర్మం అందంగా ఉంటే ఆ సంతోషమే వేరు కానీ, కొందరు అందంగా లేరని దాని కోసం వేలకు వేలు ఖర్చు పెట్టి అన్ని వాడుతుంటారు. ఫేషియల్స్ దగ్గర నుంచి క్రీమ్స్ వరకు వాడుతుంటారు.**

**అయితే, వాటి కన్నా ఈ జాగ్రత్తలు తీసుకుంటే చాలు.**

అయితే, మీరు ఏది పాటించిన సరైన పద్ధతిలో చేస్తే స్కిన్‌ని అందంగా కనిపిస్తుంది. దీనికి తగ్గ సరైన డైట్ కూడా ఫాలో అవ్వాలి. ముందు అందం కన్నా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలి.

**ఆహార ప్రణాళిక :**
సరైన సమయంలో తినాలి అంటే ఏ టైం కి ఏయే ఫుడ్స్ తీసుకోవాలో వాటిని మాత్రమే తినాలి. ఏవి పడితే అవి తినొద్దు. ముఖంలో గ్లో తగ్గుతుంది. ఇలా ఒక ఫుడ్ డైట్ పాటించడం వలన ఏజింగ్ సమస్యలు ఉండవు. వయస్సు పెరుగుతున్నా కూడా మీరు మాత్రం యవ్వనంగా కనిపిస్తారు.

**మంచి ఆహారాలు :**
మంచి స్కిన్‌కి మంచి ఫుడ్ చాలా అవసరం. పోషకాహారం తీసుకోవాలి బయట దొరికే జంక్ ఫుడ్స్ అస్సలు తీసుకోకండి. ఇంట్లో వండినవే మాత్రమే తీసుకోండి. ఇలా తీసుకోవడం వల్ల స్కిన్ గ్లో వస్తుంది.

**వ్యాయామం:**
వ్యాయామం మనల్ని అన్ని రోగాల నుంచి కాపాడుతుంది. అలాగే, ఇది చర్మ ఆరోగ్యానికి కూడా పని చేస్తుంది. ఖాళీ సమయాల్లో ఓ వ్యాయామ చేస్తే ట్యాక్సిన్స్ మొత్తం బయటికి పోతాయి. దీని వలన మీరు అందంగా కనిపిస్తారు.





కాళ్ల తిమ్మిర్ల వెనుక

## సైలెంట్ కిల్లర్..



**లైట్ తీసుకున్నారో మీ ప్రాణాలకే రిస్క్..**

రోజంతా పని చేసి ఇంటికొచ్చాక కాళ్లు గుంజుతున్నాయా..? రాత్రి పడుకున్నప్పుడు పిక్కలు పట్టినట్లు అవుతున్నాయా? అలసట వల్ల ఏమోలే అని సరిపెట్టుకుంటున్నారా..? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్టే.. కాళ్లలో వచ్చే తిమ్మిర్లు, నొప్పులు కేవలం అలసట వల్ల మాత్రమే రావని.. అవి శరీరంలో పెరుగుతున్న ఏదో ఒక తీవ్రమైన అనారోగ్యానికి ముందస్తు హెచ్చరికలని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డిమిత్రి యారోనోవ్ అభిప్రాయం ప్రకారం.. మీరు నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి లేదా తిమ్మిరి వచ్చి, విశ్రాంతి తీసుకోగానే తగ్గిపోతుంటే అది పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అయ్యే అవకాశం ఉంది. అంటే మీ కాళ్లకు రక్తాన్ని చేరవేసే ధమనుల్లో అడ్డంకులు ఏర్పడ్డాయని అర్థం. దీనిని సకాలంలో గుర్తించకపోతే పాదాలు మొద్దుబారిపోయి.. తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

లోపం ఎక్కడుంది?

శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతిన్నప్పుడు కండరాలు ఉద్రిక్తంగా మారుతాయి. మెగ్నీషియం, పొటాషియం లేదా కాల్షియం తగ్గడం వల్ల కండరాలు సరిగ్గా పనిచేయవు. విటమిన్ డి, రక్తహీనత, థైరాయిడ్ సమస్యలు కూడా తిమ్మిర్లకు ప్రధాన కారణాలు. కొత్తగా ఏదైనా మెడిసిన్ వాడుతున్నప్పుడు లేదా తీవ్రమైన వ్యాయామం చేసినప్పుడు కూడా ఈ సమస్య రావచ్చు.

ఎప్పుడు ఆందోళన చెందాలి?

సాధారణంగా ఎక్కువసేపు కూర్చోవడం లేదా డీహైడ్రేషన్ వల్ల వచ్చే తిమ్మిర్లు కొద్దిసేపటికే తగ్గిపోతాయి. కానీ పడుకున్నప్పుడు లేదా విశ్రాంతిలో ఉన్నప్పుడు కూడా తిమ్మిర్లు వస్తుంటే.. జలదరింపుతో పాటు కండరాల బలహీనత కనిపిస్తుంటే మాత్రం వెంటనే అలర్ట్ అవ్వాలి.

వీరు జాగ్రత్త

మధుమేహం, థైరాయిడ్ లేదా మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు కాళ్ల నొప్పులను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. వారానికి మూడు నాలుగు సార్లు తిమ్మిర్లు వస్తుంటే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలి. షుగర్ లెవల్స్, కిడ్నీ పనితీరును తనిఖీ చేయించుకోవడం ద్వారా పెద్ద ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు.

## ఆదిమానవుల ఎగ్ కర్రీ..

**నిప్పులపై ఇలా చేసి తింటే**



**తినేకొద్దీ తినాలనిపిస్తుంది!**
ఆదిమానవుల ఎగ్ రెసిపీ గురించి కొత్తగా వింటున్నారా, కానీ ఇది చేసుకుని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది. అయితే, దీనిని చేయడానికి నిప్పులు లేదా పొయ్యిని సిద్ధం చేసుకోవాలి. ముందుగా కోడి గుడ్లను తీసుకుని నిప్పులపై 15 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తెల్లగా ఉన్న పెంకులు నల్లబడిన తర్వాత వాటిని ఒక ప్లేట్ లోకి తీసుకోండి. కాలిన గుడ్లను తీసుకుని కోడిగుడ్డు, టమాటా కూర ఎలా వండుకుంటారో అదే రెసిపీని ఫాలో అయ్యి చేసుకుని తినడమే.

నిప్పుల్లో బాగా కాలిన గుడ్డును తీసుకుని, వాటి పెంకులను బ్రేక్ చేసి గుడ్డును బయటకు తీయండి. ఇంకా రుచిగా చేసుకోవాలనుకుంటే టమాటాలు, ఉల్లిపాయలు వేసుకుని కూరలాగా చేసుకుని తింటే టేస్టీగా ఉంటుంది. అయితే, కొందరు ఈ రెసిపీని వేరేలాగా కూడా చేస్తారు. ముందు కోడి గుడ్లను తీసుకుని దానికి మట్టిరాసి నిప్పుల్లో కాల్చుతారు. ఇలా చేస్తే గుడ్డు లోపల బాగా ఉడుకుతుందని నమ్ముతారు. ఆతర్వాత దానినితీసి అప్పటికప్పుడు తినేస్తారు.

## ట్రంప్ టారిఫ్‌లు రద్దు.. కేంద్రం నుంచి ఫస్ట్ రియాక్షన్



ప్రపంచ దేశాలపై విధించిన సుంకాల విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కేంద్రం నుంచి స్పందన వచ్చింది. అమెరికా సుప్రీంకోర్టు తీర్పును, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందనను విశ్లేషిస్తున్నామని వాణిజ్య శాఖ అధికారిక ప్రకటనలో పేర్కొంది. "సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మేం పరిశీలిస్తున్నాం. ఆ తీర్పు తర్వాత అధ్యక్షుడు మీడియాతో మాట్లాడారు. అమెరికా యంత్రాంగం కొన్ని చర్యలను ప్రకటించింది. వాటి పర్యవసానాలు ఎలా ఉండొచ్చనే దానిపై విశ్లేషిస్తున్నాం" అని పేర్కొంది.

టారిఫ్‌ల తీర్పును స్వాగతించిన మెక్రాన్
టారిఫ్‌లపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్వాగతించారు. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని నియంత్రించే శక్తి మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే.. సుప్రీం తీర్పుపై ఆగ్రహం వ్యక్తంచేసిన ట్రంప్.. ప్రపంచ దేశాలపై మళ్లీ 10శాతం టారిఫ్‌లు విధించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ టారిఫ్‌లు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అవి 150 రోజుల పాటు అమల్లోకి అమల్లో ఉంటాయని తెలిపింది. మరోవైపు, భారత్-అమెరికా మధ్య మధ్యంతర ట్రేడ్‌డీల్ ఖరారైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో భారత్‌పై 18 శాతం సుంకాలు ఉంటాయని ట్రంప్ ప్రకటించారు. అయితే అవి ఇప్పుడు 10 శాతానికి దిగిరానున్నాయి.

నినాదం మార్కెట్

## ట్రంప్ టారిఫ్‌లు రద్దు.. భారతీయులకు రీఫండ్ వస్తుందా?

భారత్ సహా ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు చెల్లవని అమెరికా సుప్రీంకోర్టు తేల్చేసింది. మరి ఇప్పటివరకు చెల్లించిన సుంకాల మాటేంటీ? ఇప్పుడు అందరిలో మెదిలే ప్రశ్న ఇదే..! ఈ విషయాన్ని కోర్టు కూడా తన తీర్పులో స్పష్టం చేయకపోయేసరికి దీనిపై గందరగోళం నెలకొంది. మరి టారి ఫ్‌ల పేరుతో గతేడాది నుంచి అగ్రరాజ్యం వసూలుచేసిన సొమ్మును తిరిగిచ్చేస్తారా? ఒకవేళ అలా చేస్తే భారత ఎగుమతిదారులకు రీఫండ్ ఏమైనా వస్తుందా? ఈ తీర్పుతో భారతీయ కంపెనీలకు ఊరట లభించనుందా?

**ఖజానాకు రూ. 12లక్షల కోట్లు**
గతేడాది ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 2న ప్రపంచదేశాలపై ఈ ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. నాటినుంచి డిసెంబరు మధ్య వరకు దిగుమతిదారుల నుంచి అదనపు సుంకాలు వసూలుచేయడం ద్వారా అమెరికా ఖజానాకు 13,300 కోట్ల డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 12 లక్షల కోట్లు) చేరాయని అంచనా. ఈ మొత్తాన్ని ఆయా కంపెనీలకు తిరిగి చెల్లించాలా, వద్దా అనే విషయాన్ని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేయలేదు. అయితే, ఇప్పటికే చాలా కంపెనీలు దీనిపై దిగువ కోర్టులను ఆశ్రయించాయి. కాస్ట్‌కో, రెవ్లాన్, బంబుల్ బీ ఫుడ్స్ వంటి కంపెనీలు రీఫండ్‌ల కోసం పిటిషన్లు దాఖలు చేశాయి.
**ట్రంప్ దూకుడుకు బ్రేకు లేయించిన భారత సంతతి లాయర్.. ఎవరీ నీల్ కత్యాల్..?**

చెల్లింపులు కంపెనీలకే..!
ట్రంప్ భారీ సుంకాలతో భారత ఎగుమతిదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా కొన్ని పరిశ్రమలకు అగ్రరాజ్యం నుంచి వచ్చే మార్కెట్ వాటా తగ్గింది. అయితే, తాజా తీర్పుతో భారత ఎగుమతిదారులకు ఎలాంటి రీఫండ్ దక్కే అవకాశాలు లేవు. ఎందుకంటే ఈ టారిఫ్‌లను చెల్లించింది అమెరికాలోని దిగుమతిదారులే. ఒకవేళ సొమ్ము వెనక్కిచ్చేస్తే అది ఆయా కంపెనీలకే వెళ్తుంది. ట్రంప్ టారిఫ్‌ల కారణంగా భారత ఎగుమతి దారులకు జరిగిన నష్టానికి అమెరికా ఎలాంటి పరిహారం చెల్లించబోదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ తీర్పుతో అగ్రరాజ్య మార్కెట్‌లో మన ఉత్పత్తులకు మళ్లీ గిరాకీ పెరిగే అవకాశం ఉంది. ఒకవేళ అమెరికాలో భారత కంపెనీలు ఏమైనా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంటే.. వారికి కొంతమేర లబ్ధి చేకూరనుంది. ఇక, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని భారత్ పునఃసమీక్షించుకునేందుకు ఈ తీర్పు దోహదపడనుంది.

**రీఫండ్లకు 12-18 నెలల పైనే..**
అయితే, టారిఫ్‌ల సొమ్ము తిరిగి దిగుమతిదారులకు చెల్లించడం అనేది సులువైన ప్రక్రియ కాదు. దీనివల్ల గందరగోళ పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. రీఫండ్‌ల కోసం అమెరికా వద్ద ప్రత్యేక ఆటోమేటిక్ వ్యవస్థ అంటూ ఏదీ లేదు. కంపెనీలే చట్టబద్ధంగా దీనిపై దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని అగ్రరాజ్య మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ అందుకు కోర్టులు అనుమతినిస్తే.. యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెన్సీ వాటిని సమీక్షించి చెల్లింపులు చేపట్టే అవకాశం ఉంది. అయితే, అది చాలా సుదీర్ఘ ప్రక్రియ. దాదాపు 12-18 నెలలు పట్టొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 'రీఫండ్ వ్యాజ్యాలన్నీ పూర్తయ్యేసరికి రెండేళ్లు పట్టొచ్చు' అని ట్రంప్ కూడా విలేకరులతో అన్నారు.




గతంలోనూ ట్రేడ్‌కు సంబంధించిన కేసుల్లో కంపెనీలకు అమెరికా సొమ్ము తిరిగి చెల్లించిన సందర్భాలు ఉన్నాయి. ఎగుమతులపై హార్బర్ మెయింటినెన్స్ ఫీజు రాజ్యాంగవిరుద్ధమని 1990ల్లో పలు కోర్టులు తీర్పునిచ్చాయి. ఆయా ఎగుమతిదారులు చెల్లించిన ఫీజులను రీఫండ్ చేసేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని న్యాయస్థానాలను ఆదేశించాయి. దానికి అనుగుణంగా యూఎస్ కస్టమ్స్ అధికారులు రీఫండ్ ప్రక్రియ చేపట్టారు. అయితే, ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి ఎన్నడూ రిఫండ్ చేయలేదు. మరి ప్రస్తుత పరిస్థితుల్లో ఈ చెల్లింపులపై అమెరికా ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే..!

## స్క్రాప్ దొంగల ఆట కట్టించిన సింగరేణి సెక్యూరిటీ





**గోదావరిఖని, జూలై 3(సింగిడి):** మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో సింగరేణి కంపెనీకి చెందిన స్క్రాప్‌ను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది కి మేడిపల్లి బేస్ వర్క్‌షాప్ సమీపంలో ఆటోలో స్క్రాప్ (రేడియేటర్)ను తరలిస్తున్న వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి సుమారు రూ.30 వేల విలువైన సింగరేణి స్క్రాప్‌తో పాటు ఆటోను స్వాధీనం చేసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.అప్రమత్తంగా వ్యవహరించి చోరీ యత్నాన్ని భగ్నం చేసిన జూనియర్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అక్బర్ అలీ, షిఫ్ట్ జమాదార్లు బి. తిరుపతి, ఆర్. వెంకటస్వామి, సెక్యూరిటీ గార్డు ఎం. పోషం సెక్యూరిటీ సిబ్బందిని ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అభినందించారు.

## తహసీల్దార్‌ను కలిసిన ఆలయ చైర్మన్




**జమ్మికుంట, జులై 3 (నినాదం):** సాధారణ బదిలీల్లో భాగంగా ఇల్లంతకుంట మండలానికి నూతన తాహసిల్దార్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన మనోజ్ కుమార్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మార్వో ను శాలువాతో సన్మానం చేసి దేవస్థానం మెమెశీటో, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఆదాయకుల ధ్రువీకరణ పత్రాల కోసం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వారికి తొందరగా సర్టిఫికెట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో తెలపడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల ను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మహిళా అధికారుల చారిత్రాత్మక దీక్ష




**గోదావరిఖని, 03(సింగిడి):** సింగరేణి అధికారుల సంఘం (సి యం ఓ ఏ ఐ ) ఆధ్వర్యంలో ఆర్జీ-1 జీఎం కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో ఐదో రోజు మహిళా అధికారుల బృందం పాల్గొంది. కోల్ ఇండియాతో సమానంగా పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ బకాయిలు, ఇతర అలవెన్సులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా మహిళా అధికారులు నిరాహార దీక్షలో పాల్గొనడం చారిత్రాత్మకమని సి యం ఓ ఏ ఐ నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు దీక్షకు సంఘీభావం తెలిపారు.



# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

### కళ్ళుండి చూడలేని వ్యక్తి కౌశిక్ రెడ్డి

### ఏజెంట్లు ఓటర్లకి అవగాహన కల్పించాలి..

బీహార్,పచ్చిమ బెంగాల్‌లో జరిగినట్టు ఇక్కడ కూడా ఓట్ల తొలగింపు కార్యక్రమం పేరుతో నిజమైన ఓటర్లను తొలగించకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఈ సవరణ ప్రక్రియ కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.దీనికి వార్డ్ కో ఆర్డినేటర్లు,బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటర్లకి అవగాహన కల్పించాలని సూచించారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాం

### నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్

### సర్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమం

**జమ్మికుంట, జులై 3 (సింగిడి):** సమగ్ర ఓటు సవరణలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని,దానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బిఎల్ఓ,బిఎల్ఏలను సంప్రదించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోనీ 14,17 వార్డులలో సర్ పై ఇంటి ఇంటికి తిరుగుతూ సవరణ ప్రక్రియ గురించి ఆరా తీశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు కళ్ళ ముందు కనిపిస్తుంటే,గ్యారంటీల్లో ఒక్కటైన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి స్వయంగా కౌశిక్ రెడ్డి వెళ్ళి రిబ్బన్ కట్ చేస్తున్నాడని ఇది కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పనితీరు అని,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్నబియ్యం,ఉచిత బస్,రుణమాఫీ,రైతు భరోసా,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,మహిళా సాధికారతకు భరోసా ఇస్తూ వారికి వడ్డీలేని రుణాలు ఇచ్చామని,అంతే కాకుండా వైద్య విషయంలో ముందుండాలని ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కోసం 30 లక్షలు,డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేయించామని, ఇల్లందుకుంట లో నూతన రెవెన్యూ భవనం మంజూరు చేయించామని అన్నారు. 2న్నర ఏండ్లు ఎమ్మెల్సీ, విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా ఇవి ఎందుకు చేయలేదని అన్నారు. ఇప్పుడిస్తున్న కళ్యాణ లక్ష్మీ,సీఎంఆర్ఎఫ్ చెక్కులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నవే అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సర్ హుజురాబాద్ కో ఆర్డినేటర్,వార్డ్ కో ఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## అత్యవసర వైద్యంలోనూ అనస్తీషియాలజిస్టుల పాత్ర కీలకం

### రాష్ట్ర అనస్తీషియాలజిస్టుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవులపల్లి ప్రవీణ్ కుమార్, నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్

**కరీంనగర్, జులై3(సింగిడి):** అనస్తీషియాలజీ అనేది కేవలం శస్త్రచికిత్సలకే పరిమితం కాదని, అత్యవసర వైద్యం, క్లిష్ట చికిత్స, నొప్పి నివారణ, ఆస్పత్రి నిర్వహణ వంటి విభాగాల్లోనూ అనస్తీషియాలజిస్టుల సేవలు అత్యంత కీలకమని రాష్ట్ర అనస్తీషియాలజిస్టుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవులపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. శిశు, గుండె, మెదడు, ఎముకలు, స్త్రీరోగ శస్త్రచికిత్సలు సహా అన్ని రకాల ఆపరేషన్లలో రోగి ప్రాణాధార వ్యవస్థలను సురక్షితంగా నిర్వహించే బాధ్యత అనస్తీషియాల జిస్టులదేనని పేర్కొన్నారు. మారుతున్న వైద్య రంగానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సూచించారు.శుక్రవారం రోజున నగరం లోని ఐఎంఏ హాల్‌లో రాష్ట్ర స్థాయి అనస్తీషియాలజిస్టుల మహాసదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు మహాసదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్ మాట్లాడుతూ, అప్రమత్తత, ఆవిష్కరణ, రోగి కేంద్రిత ఆధారిత వైద్య విధానం అనే ప్రధానాంశంతో మహాసదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని రెనీ, సన్‌రైజ్, ప్రతిమ, చల్మెడ ఆస్పత్రుల్లో యాంత్రిక శ్వాసక్రియ నిర్వహణ, క్లిష్ట చికిత్స, రక్తప్రసరణ పర్యవేక్షణ, అల్ట్రాసౌండ్ మార్గదర్శక నాడీ నిరోధక పద్ధతులు, కృత్రిమ మేధ వినియోగంపై ఐదు ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించి జాతీయ, రాష్ట్ర స్థాయి నిపుణులు ప్రాయోగిక శిక్షణ అందించారని చెప్పారు.వివిధ వైద్య కళాశాలల నుంచి సుమారు 250 మంది పీజీ వైద్యులు ఈ శిక్షణలో పాల్గొనగా, మహాసదస్సుకు ప్రత్యక్ష నమోదులతో కలిపి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసదస్సుకు ముఖ్య అతిథిగా కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె. రమేష్ రెడ్డి, గౌరవ అతిథులుగా ఎమ్మెల్యే కాంపల్లి సత్యనారాయణ, ప్రతిమ ఆస్పత్రుల డైరెక్టర్ డాక్టర్ బోయినపల్లి హరిణి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. తకీయుద్దీన్ ఖాన్, ప్రత్యేక ఆహ్వానితుడిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనస శ్రీరామ్ హాజరుకానున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అనస్తీషియా లజిస్టుల సంఘం, జిల్లా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల ఫలితాలపై స్టే

### ఓటరు జాబితా, ఎన్నికల ప్రక్రియలో లోపాలపై అభ్యంతరాలు పాత కమిటీ కొనసాగించాలని ఆదేశాలు




**కరీంనగర్, జులై3(సింగిడి):** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల వ్యవహారంపై వరంగల్ సహకార ట్రిబ్యునల్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ఫలితాల అమలుపై స్టే విధిస్తూ, ఎన్నికలకు ముందు ఉన్న పర్సన్-ఇన్-చార్జి కమిటీనే కొనసాగించాలని ఆదేశించింది. అయితే ఆ కమిటీ రోజువారీ పరిపాలన మాత్రమే నిర్వహించాలని, ఎలాంటి విధానపరమైన లేదా కీలక నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.ఎన్నికల ఓటరు జాబితా తయారీలో నిబంధనల ఉల్లంఘనలు, అక్రమాలు జరిగాయనే అభ్యంతరాలను ట్రిబ్యునల్ ప్రాథమికంగా గుర్తించింది. సాధారణ సభ సమావేశాలకు హాజరుకాని సభ్యులకు కూడా ఓటు హక్కు కల్పించడాన్ని ప్రశ్నించింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని పేర్కొంటూ, నామినేషన్ పత్రాలు, ఓటరు జాబితా, బ్యాలెట్ పత్రాలు సహా అన్ని ఎన్నికల రికార్డులను భద్రపరచాలని ఆదేశించింది.అలాగే ఎన్నికల నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలు, నిబంధనల ఉల్లంఘనలపై జిల్లా సహకార అధికారి, ఎన్నికల అధికారి వారం రోజుల్లో వివరణతో పాటు కౌంటర్ దాఖలు చేయాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. ఈ పిటిషన్‌ను గడ్డం విలాస్ రెడ్డి ఓపీ నం. 163/2025 ద్వారా దాఖలు చేయగా, ఆయన తరఫున న్యాయవాది నరసింహాచార్యులు వాదనలు వినిపించారు.అర్బన్ బ్యాంక్ పాలకవర్గం భవితవ్యం ఎటు తేలనుందో వేచి చూడాలి..

## ప్రతి గ్రామానికి అయ్యప్ప ధర్మ ప్రచారమే లక్ష్యం

### డా.రవికుమార్ నాగండ్ల

**గోదావరిఖని, జూలై 03(సింగిడి):** అయ్యప్ప ధర్మ ప్రచారం, సేవా కార్యక్రమాలను గ్రామస్థాయికి విస్తరించాలనే లక్ష్యంతో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) పెద్దపల్లి జిల్లాలో బ్రాంచ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది అని కమిటీ అధ్యక్షుడు డా. రవికుమార్ నాగండ్ల అన్నారు. ఈ మేరకు గోదావరిఖనిలో నిర్వహించిన సమావేశంలో గోదావరిఖని బ్రాంచ్-1 కమిటీని ప్రకటించి నూతన పదవీ బాధ్యతలను అప్పగించారు.కమిటీ అధ్యక్షుడిగా డా. రవికుమార్ నాగండ్ల, కార్యదర్శిగా ఆర్.ఎస్. మూర్తి, కోశాధికారిగా రావికంటి శ్రీకాంత్‌తో పాటు ఇతర సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా డా. రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ, "క్రమశిక్షణ--సేవ--భక్తి" అనే మూడు సూత్రాలతో అయ్యప్ప సేవా కార్యక్రమాలను గ్రామస్థాయికి విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, ప్రధాన పట్టణాల్లో ఏబీఏపీ బ్రాంచ్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చివరగా ప్రతి అయ్యప్ప భక్తుడు సేవా కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని నాయకులు పిలుపునిచ్చారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి అవగాహనతో మాట్లాడాలి

### మేడిగడ్డ మరమ్మతులు పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలి

### హరీశ్‌రావుపై విజయరమణరావు వ్యాఖ్యలు ఖండనీయం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు



**కరీంనగర్, జులై3(సింగిడి):** కాంగ్రెస్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మాజీ మంత్రి హరీశ్‌రావుపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణా రావు తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేసే ముందు దాని నిర్మాణం, సాంకేతికత, ఉపయోగాలపై పూర్తి అవగాహన కలిగి మాట్లాడాలని ఆయన సూచించారు.శుక్రవారం రోజున ఆయన క్యాంపు ఆఫీస్ మానకొండూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచం లోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల్లో కాళేశ్వరం ఒకటని పేర్కొన్న ఆయన, ఇందులో 1,531 కిలోమీటర్ల గురుత్వాకర్షణ కాలువలు, 20 పంపు గృహాలు, 20 జలాశయాలు, 1,832 కిలోమీటర్ల నీటి సరఫరా వ్యవస్థ, 240 టీఎంసీల నిల్వ సామర్థ్యం, 204 కిలోమీటర్ల సొరంగ మార్గాలు ఉన్నాయని వివరించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, లోయర్ మానేరు, అప్పర్ మానేరు, అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మసాగర్, సింగూర్, నిజాంసాగర్, శ్రీరాం సాగర్ జలాశయాలను ఈ ప్రాజెక్టు అనుసంధానిస్తుందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా అపఖ్యాతిపాలు చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు చేసే ముందు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు, ఉత్తర్వులను పరిశీలించాలని విజయరమణరావుకు సూచించారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు వివరించాలని అన్నారు. గోదావరి నుంచి నీటిని ఎత్తిపోసి తిరిగి గోదావరిలోనే విడుదల చేసే విధానంపై చేసిన వ్యాఖ్యలు సరైన అవగాహన లేకుండా చేసినవేనని పేర్కొంటూ, మహారాష్ట్ర, అమెరికా తదితర ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులు అమల్లో ఉన్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు వాస్తవాలు, సాంకేతిక అంశాలపై అవగాహనతో బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులని రామ కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ నాయకులతో బహిరంగ చర్చకు సవాల్ విసిరిన కాంగ్రెస్ మంత్రులు, చర్చకు వారు సిద్ధమని ప్రకటించిన తర్వాత వెనక్కి తగ్గడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుల జీవనాడి అని పేర్కొన్న ఆయన, రాజకీయాలకు అతీతంగా మేడిగడ్డ బ్యారేజీని పునరుద్ధరించి, ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. హరీశ్‌రావుపై వ్యక్తిగత విమర్శలు మానుకుని వాస్తవాల ఆధారంగా రాజకీయ చర్చలు జరపాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసి శేఖర్ గౌడ్, పార్టీ అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రముఖ వ్యాపారి మృతి

### మహేష్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే




**జమ్మికుంట, జులై 3 (సింగిడి):** జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారి అయిత మహేష్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహేష్ గురువారం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. మహేష్ మరణ వార్త తెలుసుకున్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మహేష్ నివాసానికి చేరుకుని ఆయన పార్థీవదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యంగా ఉండాలని మీకు మీ కుటుంబా అండగా ఉంటానని మహేష్ పిల్లలను అక్కున చేర్చుకొని ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్న వయసులోనే మహేష్ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని అందరితో కలిసి ఉండే మహేష్ అకాల మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి టిఆర్ఎస్ మహిళా నేత ఆకినపల్లి శిరీష తోపాటు పట్టణానికి చెందిన పలుమురు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు

### సీపీ అంబర్ కిశోర్ ఝా



**గోదావరిఖని, జూలై 03(సింగిడి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు పోలీసులంటే భయం కలిగేలా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీలు శుక్రవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనలో సమన్వయంతో పనిచేయాలని సీపీ ఆదేశించారు.

## వ్యాపారులే పట్టణ ఆర్థికాభివృద్ధికి వెన్నెముక



**గోదావరిఖని, జూలై 3(సింగిడి):** పట్టణ ఆర్థికాభివృద్ధిలో వ్యాపారుల పాత్ర కీలకమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్ర వారం గోదావరిఖని చౌరస్తాలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం దుకాణాలను సందర్శించి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాణిజ్య రంగం రోజురోజుకు అభివృద్ధి చెందడం సంతోషకరమని పేర్కొన్నారు. నూతన వ్యాపార సముదాయాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పట్టణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలిపారు. వ్యాపారులు నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించిన ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గంలో వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 4-7-2026



# కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరిట భారీగా ప్రజాధనం వృథా

### కరీంనగర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన స్వాగతం

### బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర విమర్శలు

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కరీంనగర్, జులై3(సింగిడి):** ఒక వివాహ వేడుకకు హాజరయ్యేందుకు శుక్రవారం రోజున కరీంనగర్‌కు వచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం వి-పార్క్ హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా కార్పొరేషన్లు, సొసైటీల ద్వారా భారీగా అప్పులు చేయడం వల్ల రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేసిన అప్పులకు భారీ మొత్తంలో వడ్డీలు, వాయిదాలు చెల్లిస్తున్నదని తెలిపారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో వేలాది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు ఇప్పటివరకు సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట భారీగా ప్రజాధనం వృథా అయిందని ఆరోపించిన ఆయన, బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఇసుక అక్రమాలు, నేరెళ్ల ఘటన వంటి సంఘటనలను ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు ఇచ్చారని, రానున్న ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి మరోసారి అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, పడాల రాహుల్ గౌడ్, ఊట్కూరు నరేందర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, ఒడితల ప్రణవ్, సంగీతం శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం భారీ విదేశీ పెట్టుబడులను ఆకర్షించిందని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, గతంలో బీఆర్ఎస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి కీలక అంశాల్లో మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ పదేళ్ల పాలనలో ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ధరల నియంత్రణ వంటి అంశాల్లో విఫలమైందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్యులపై తీవ్ర భారం పడిందన్నారు.కుల, మత రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు తెలంగాణలో ఫలించవని స్పష్టం చేసిన ఆయన, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

# బాకీ బియ్యం అప్పగించాలిసిందే..

### నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు

### టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్



**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 03(సింగిడి):** డిఫాల్ట్ మిల్లర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్ శుక్రవారం భూపాలపల్లి కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 శాతం బియ్యం సరఫరా, 25 శాతం పెనాల్టీ వసూళ్లు, 2022-23 రబీ సీజన్‌లో వేలం వేసిన వడ్లకు సంబంధించిన బియ్యం రికవరీ అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో ఓఎస్‌డీ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి బాకీ ఉన్న బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి స్థాయిలో అప్పగించాలని మిల్లర్లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం అందజేయని మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రెవెన్యూ రికవరీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ధాన్యం, బియ్యం రికవరీ విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బియ్యం సరఫరా ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఏఎస్‌వో వేణుగోపాల్, డీటీలు రాజు, సురేందర్‌తో పాటు డిఫాల్ట్ మిల్లర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

### పునరావాస, పునర్నిర్మాణ ప్యాకేజీలను పగడ్బందీగా అమలుపరచాలి

### ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు



**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 03 (సింగిడి):** ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితులకు అందించాల్సిన పునరావాస, పునర్నిర్మాణ ప్యాకేజీలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు సూచించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, జెన్కో, సింగరేణి సంస్థలకు జరుగుతున్న భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ అంశంపై పిఎన్, పిడి, అవార్డు తదితర ప్రక్రియను సంబంధిత ఆడికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూ నిర్వాసితులకు అందాల్సిన ప్యాకేజీలను ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో అందించాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం ఈ అంశాలకు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, భూసేకరణకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూ సేకరణ పూర్తి అయితే తక్షణమే ఇరిగేషన్ శాఖకు భూములను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, జెన్కో సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోండి

### వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ముజాహిద్ ఖాన్

**వనపర్తి ప్రతినిధి, జులై 3 (సింగిడి) :** ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ముజాహిద్ ఖాన్ కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల 9వ, 10వ తరగతి బీసీ విద్యార్థుల నుంచి 2025-26, 2026-27 విద్యా సంవత్సరాలకు ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులకు ఏడాదికి రూ.4 వేల చొప్పున ఉపకార వేతనం మంజూరవుతుందని, గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎస్.ఎస్.పి ఓటీఆర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, ఆధార్, ఫేస్ ఐడీ ద్వారా 14 అంకెల ఓటీఆర్ నంబర్ ను పొందాలని తెలిపారు. మీసేవా కేంద్రం ద్వారా ఈపాస్ వెబ్సైట్లో ఫ్రెష్, రెన్యూవల్ దరఖాస్తును నమోదు చేసుకోవాలని చెప్పారు. పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్, కులము, ఆదాయం, విద్యార్హత సర్టిఫికెట్లు జతచేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఆధునిక నగరంగా తీర్చిదిద్దే పనులకు శ్రీకారం

### కరీంనగర్ అభివృద్ధికి భారీ నిధులు.రూ.840 కోట్లతో నగర రూపురేఖలు మారుస్తాం

### 37వ డివిజన్‌లో రూ.77 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన. రాష్ట్ర ప్రభుత్వంపై, కాంగ్రెస్, బిఆర్ఎస్‌పై విమర్శలు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జులై3(సింగిడి):** నగరంలోని 37వ డివిజన్‌లో రూ.77 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు శుక్రవారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని తెలిపారు.మరో వారం రోజుల్లో రూ.50 కోట్ల పట్టణాభివృద్ధి నిధులతో నగరంలోని రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని, మరో మూడు నెలల్లో కేంద్రం మంజూరు చేసిన రూ.840 కోట్ల అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద కరీంనగర్‌ను ఆధునిక నగరంగా తీర్చిదిద్దే పనులకు శ్రీకారం చుడతామని వెల్లడించారు.బీజేపీ మేయర్ బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లోనే నగరానికి అభివృద్ధి నిధులు తీసుకురాగలిగామని పేర్కొన్నారు. గతంలో నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం అభివృద్ధి పనులను వేగంగా చేపట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. నగరంలో పార్కింగ్ సమస్యకు రూ.25 కోట్లతో శాశ్వత పరిష్కారం చూపుతామని, అమృత్ పథకం ద్వారా తాగునీటి సమస్యను నివారిస్తామని చెప్పారు.తాను ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చామని, ఇందులో రహదారుల అభివృద్ధికే రూ.10 వేల కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. దసరా నాటికి కరీంనగర్, వరంగల్ జాతీయ రహదారి పనులు పూర్తి చేస్తామని, త్వరలో కరీంనగర్, జగిత్యాల రహదారి, గన్నేరువరం వంతెన నిర్మాణ పనులు కూడా ప్రారంభమవుతాయని వెల్లడించారు.37వ డివిజన్ ప్రజలు బీజేపీపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, సమస్యలేని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రెండు పార్టీలు అవినీతికి పాల్పడ్డాయని, రాబోయే రోజుల్లో ప్రజలు వాటిని తిరస్కరిస్తారని అన్నారు. తెలంగాణలోనూ ద్వంద్వ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ కేసు విచారణ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.అర్బన్ చాలెంజ్ ఫండ్ కేంద్ర ప్రభుత్వ పథకమేనని, దేశవ్యాప్తంగా ఎంపికైన కొద్ది ప్రాజెక్టుల్లో కరీంనగర్‌కు చోటు దక్కడం గర్వకారణమన్నారు. దీనిపై రాష్ట్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు అవగాహన లేమికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే కరీంనగర్ నగరపాలక సంస్థకు కూడా తగిన నిధులు కేటాయించాలని కోరారు.ఉపాధి హామీ పథకం ద్వారా దేశవ్యాప్తంగా రూ.8 లక్షల కోట్లకు పైగా, తెలంగాణలో రూ.39 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. కొత్త విధానం ద్వారా శాశ్వత ఆస్తుల సృష్టితో పాటు కూలీలకు 125 రోజుల ఉపాధి, పని కల్పించకపోతే 15 రోజుల్లో వేతనం చెల్లించే నిబంధన అమలు చేస్తామని చెప్పారు. పాఠశాలల్లో అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం అందించడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించి వాటిని బలోపేతం చేయాలని కోరారు.కరీంనగర్‌లో డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, హుజూరాబాద్‌లోనూ డంపింగ్ యార్డు ఏర్పాటును బీజేపీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. సింగరేణిలో బొగ్గు అక్రమాలపై తక్షణ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, అవసరమైతే కేంద్రం ద్వారా విచారణ జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని బండి సంజయ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కమీషనర్ ప్రఫుల్ కుమార్ దేశాయ్, మేయర్ కోలగాని శ్రీనివాస్, ఉప మేయర్ వై సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ కేఏపిపి చంద్ర, 38డివిజన్ కార్పొరేటర్ సరస్వతి,ఎంఐఎం నాయకులు, హమ్మద్, బాబుజాని, బిజెపి నాయకులు రాజేంద్ర ప్రసాద్, గూట్ల శంకర్, మోసర్ల రాంరెడ్డి, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత





### త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం అమలు

### దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జులై 3 (సింగిడి):** విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలం రాయినిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం, అలాగే అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కిచెన్ షెడ్ ప్రారంభించి, నూతన తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు అధికంగా డిమాండ్ ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యంతో పాటు విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాయినిపేట పాఠశాలకు జిల్లా కలెక్టర్ తన నిధుల నుంచి రూ.23.80 లక్షలు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని, ఇందుకు ప్రత్యేకంగా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే కృత్రిమ మేధస్సు విద్యను కూడా ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాయిని పేట ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతమైన ఉపాధ్యాయ బృందం పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను మరింత సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, రాయినిపేట సర్పంచ్ భాగ్యలక్ష్మి, డి ఎస్ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రతలో ఈవీఎంలు

### • జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూలై 3(సింగిడి):** జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్



(రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివరించారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

### • కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జులై 3 (సింగిడి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యా శాఖ అధికారి యాదయ్యతో కలిసి మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతులు, విద్యార్థుల (ఎన్రోల్మెంట్ )నమోదు, పదో తరగతి ఫలితాల మెరుగుదలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ తగ్గుముఖం పట్టకుండా, ఎన్రోల్మెంట్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రతి గ్రామంలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పక్కాగా నమోదు చేయాలని, ఈ ప్రక్రియపై ఎంఈఓలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు కల్పించిన గ్యాస్ కనెక్షన్లు సహా తదితర సౌకర్యాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్యాస్ కనెక్షన్ పై కాకుండా కట్టెల పొయ్యి పై వండుతున్నట్లు కనిపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే యూ డైస్ పోర్టల్లో వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు, పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక వసతుల సమాచారాన్ని అప్డేట్ చేయాలని ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో బాలబాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉండేలా



చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు లేని పాఠశాలలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అవసరమైన వాటికి పనులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పదో తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచేలా నాణ్యమైన అధ్యయన సామగ్రిని సిద్ధం చేయాలని సూచించారు.గతేడాది గణితంలో విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించేందుకు రూపొందించిన పుస్తకం మాదిరి ఏడాది కూడా సైన్స్, ఇంగ్లీష్ లో ప్రత్యేక పుస్తకాలను రూపొందించి విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు.ఈ సమావేశంలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

Editorial

## నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని.. వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద.. అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియం తృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి.


'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదన లను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయి తనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించా లంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయ పడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు.

చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడా నికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించు కున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావ నో గుర్తుచే శారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ. 12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ. 16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌క న్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణ మైంది.

## నేటి తరానికి ఆదర్శం...
# కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం

ఆయన విలువలతో కూడిన నిబద్ద త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకితుడు. ఆయనే నిస్వార్థానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్పయ్య. దృఢ సంక ల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమా యకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకట ప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మిం చినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యో ధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు.

స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య...స్వాతం త్ర్యం తరువాత



పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకో గానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తు న్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేక పోతు న్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉం డే పరిస్థితి లేదు."విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది.

కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22న పాత గుంటూ రులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు.

ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు.

1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎన్. శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్ర మం రూపొందించాడు.

1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్యదర్శి వెంకటప్ప య్యే. ఆరోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగిం చడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వా నికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు.

1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.

1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తల పెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది.

1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య.

ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

**– రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## ప్రధాని నివాసం కోసం మురికివాడల ఖాళీ
### ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు
### దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, (సింగిడి):** దేశ రాజధాని న్యూఢిల్లీలో పరధాని నూతన నివాస నిర్మాణం.. దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మురికి వాడల్లో నివాసముంటున్న కుటుంబాలపై పడింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారిని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. అక్కడి నుంచి ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించింది. దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు అందాయని తెలుస్తున్నది. అయితే కచ్చితమైన గడువు తేదీని పేర్కొనకపోవడం, పునరావాసంపై ఎలాంటి స్పష్టతా లేకపోవడంతో అక్కడి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాని నూతన నివాసం నిర్మాణం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నోటీసులు వచ్చినట్టు అంతా భావిస్తు న్నారు. రేస్‌కోర్స్ రోడ్ వెంట ఉన్న భాయిరామ్ క్యాంప్, మస్జిద్ క్యాంప్, డిఐడి క్యాంప్ నివాసితులకు ఈ నోటీసులు అందినట్టు సమాచారం. నోటీసులో ఆ భూమిని ప్రభుత్వా నికి చెందినదనీ, ఇకపై అక్కడ నివసించడం అనధికారికంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదేశాలను పాటించకపోతే చట్ట ప్రకారం అక్కడి నుంచి తొలగింపు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. ఈ నోటీసుతో అక్కడి స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది నిరుపేదల అక్కడ నివసిస్తూ సమీప ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. ఖాళీ చేయాల్సిన గడువు, పునరావాసం, ప్రత్యామ్నాయాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని వారు అంటున్నారు.



## తెలంగాణ సిరుల నల్ల బంగారం...
# సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అనేది సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వం, భారత దేశ ప్రభుత్వ వాటాలతో నడిచే ప్రభుత్వ రంగ బొగ్గు మైనింగ్ కంపెనీ. తెలంగాణ రాష్ట్రం అనేక తయారీ రంగ పరిశ్రమలైన ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సిమెంట్, ఖనిజాధార పరిశ్రమలు, వస్తు పరిశ్రమలు, లెదర్ పరిశ్రమలు చేనేత ఆటోమొబైల్స్ సుగంధ ద్రవ్యాలు హార్టికల్చర్ పౌల్ట్రీ వ్యవసాయ బయోటెక్నాలజీ రక్షణ రంగా పరిశ్రమలు మొదలైన వాటికి నిలయం.



**తెలంగాణ పరిశ్రమలు:**
పారిశ్రామిక రంగం మెల్లగా అభివృద్ధి దిశగా పయనిస్తూ రాష్ట్ర స్థూల దేశ ఉత్పత్తిలో 25% నుండి 30% వరకు వాటాలను కలిగి ఉంది. పారిశ్రామిక రంగం భారతదేశంలో ఎలాగైతే పెరుగుదల చూపిస్తుందో అదే ధోరణితో రాష్ట్రంలో కూడా ఈ రంగం అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామిక రంగ పనితీరును ప్రధానంగా పారిశ్రామిక ఉత్పత్తి సూచి ద్వారా పర్యవేక్షిస్తారు. తెలంగాణలో పేరు పొందిన ప్రముఖ బొగ్గు మైనింగ్ కంపెనీ సింగరేణి క్యాలరీస్ లిమిటెడ్. ఈ కంపెనీని కేంద్ర ప్రభుత్వం 2006లోనే మినీ రత్న హోదాను కల్పించింది. ఈ కంపెనీలోని బొగ్గు నిల్వలు ప్రాణహిత గోదావరి లోయ వరకు 350 కిలోమీటర్ల మేర వ్యాపించి భూగర్భ నిల్వలు ఏకంగా 8781 మిలియన్ టన్నులు నిల్వ ఉన్నాయి. సింగరేణి కంపెనీ ప్రస్తుతం నాలుగో జిల్లాలలో 16 ఓపెన్ కాస్ట్ 31 భూగర్భ మైనింగ్ నిర్వహిస్తూ 58 837 మందికి ఉపాధి అవకాశం కల్పిస్తుంది.

బొగ్గు ఉత్పత్తి:సింగరేణి క్యాలరీస్ పరిశ్రమలలో ప్రముఖ పాత్ర వహించే బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా ఉత్పత్తి చేస్తుంది దీనికి మినీ రత్న హోదాను కల్పించారు. దీని కేంద్ర కార్యాలయం ఖమ్మంలోని కొత్తగూడెంలో ఉంది. 1774లో వారం హేస్టింగ్ అనుమతితో సాంబార్ హెడ్లిల ద్వారా మొదటిసారి త్రవ్వకాలు జరిగాయి. ఆ తర్వాత దీన్ని 1886లో హైదరాబాద్ దక్కన్ అని పేరు పెట్టి 1920లో సింగరేణి క్యాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్ సి సి ఎల్) గా పేరు మార్చారు. 1956 నుండి దీని రాష్ట్రస్థాయి పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ గా పరిగణిస్తున్నారు. సింగరేణి కాలరీస్ లిమిటెడ్ పర్యావరణానికి నష్టం కలగజేయకుండా ఉండడానికి మరియు జీవన నాణ్యతను పెంచడానికి అనేక పర్యావరణ అనుకూలమైన పద్ధతులను ప్రారంభించింది. అన్ని మైనింగ్ ప్రాంతాల్లో విస్తృతమైన గ్రీన్ బెల్టులు అభివృద్ధి చేయడమే కాకుండా పర్యావరణంపై తవ్వకాల ప్రభావాన్ని అంచనా వేయడానికి గాలి నీటి నాణ్యతను నిరంతరం పరిశీలిస్తూ దిద్దుబాటు చేయలను అమలు చేస్తున్నారు.

పర్యావరణ అనుమతులు: ఈ సంస్థ పర్యావరణ పరిరక్షణకు ఆరోగ్య పరిరక్షణకు అనేకమైన పర్యావరణహిత పద్ధతులను అభివృద్ధి పరిచింది. ఓపెన్ కాస్ట్ మైనింగ్ ముందు గ్రీన్ బెల్ట్ ను అభివృద్ధిపరిచింది . ఈ సంస్థ సామాజిక అడవుల పెంపకాన్ని ప్రోత్సహించడానికి సామాజిక బాధ్యతలు నెరవేరడానికి గాలి నీటి కాలుష్యం తగ్గించడానికి రుతుపవనాలకు ముందు అందరూ ఉద్యోగులకు విస్తృతంగా మొక్కలను సరఫరా చేస్తారు. ఈ సంస్థ ఉద్యోగస్తులు అందరికీ ఉచితంగా వంట గ్యాస్ ను సరఫరా చేస్తుంది. ఈ సంస్థ యొక్క అన్ని పాఠశాలల్లో పాఠ్యాంశాలలో భాగంగా పర్యావరణాన్ని పరిచయం చేసిన ప్రభుత్వ రంగ సంస్థ బహుశా ఈ సంస్థ ఒకటే కావచ్చు. మరో అడుగు ముందుకు వేసి వినూత్న రీతిలో అన్ని రకాల పర్యావరణ అభివృద్ధికి తోడ్పడే ఉద్యోగాలను ఎక్కువ సన్మాన అవార్డు ఇవ్వడం ద్వారా ప్రజలను ఉత్తేజపరుస్తుంది. గత నాలుగేళ్లలో ఈ కంపెనీ మురికి శుద్ధి ప్రాంతం స్థాపించడం ఔషధ మొక్కలు నాటడం కార్యక్రమాలు చేపట్టింది. అంతేకాకుండా ఈ సంస్థ ఎక్కువ పార్కులను అభివృద్ధి చేయడం వల్ల డైరెక్టర్ల సంస్థ నుండి 2005లో గోల్డెన్ పీకాక్ అవార్డు పొందింది. దేశంలోని ప్రతిష్టాత్మక అవార్డు పేరు పొందిన మొట్టమొదటి కంపెనీగా ఉన్నత స్థానాన్ని దక్కించుకుంది. ఫ్లయాష్ ఉపయోగించే విధానంలో సహాయపడినందుకు ఈ సంస్థకు 25లో జాతీయ ఫ్లాష్ అవార్డు వచ్చింది. ఈ సంస్థ పర్యావరణ పరిరక్షణ పాటించి వినూత్న పద్ధతులను సంకలనం చేసినందుకు ఎకో ఫ్రెండ్లీ కోల్ మైనింగ్ సింగరేణి అప్రోచ్ అనే అవార్డు దక్కడం యాధృచ్ఛికమే కదా.



**పందిరి: శ్రీనివాసులు.**
ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ,
ఎంసీజే ( జర్నలిజం),
పీజీ డిసిజే ( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.

## కౌమార యువత వ్యక్తిత్వ నిర్మాణమే ధ్యేయంగా..!

స్కౌటింగ్ ఆలోచనలకు తుది రూపమిచ్చి వ్యవస్థాప కుడిగా పేరుగాంచిన రాబర్ట్ బాడెన్ పోవెల్‌తో పాటు వారు సహధర్మచారిణి ఓలావె బాడెన్ పోవెల్ జన్మదినం 22 ఫిబ్రవరి (1857) సందర్భంగా ప్రతి ఏట 22 ఫిబ్రవరిన ప్రపంచవ్యాప్తంగా విద్యాలయాల్లో "ప్రపంచ స్కౌట్స్ దినోత్స వం లేదా వరల్డ్ స్కౌట్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. విశ్వ స్కౌటింగ్ సంఘాలతో పాటు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాయి. 1908లో బాయ్ స్కౌట్స్‌ను ప్రారంభిం చిన రాబర్ట్ బాడెన్ పోవెల్, 1910లో గర్ల్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను స్థాపించారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక పరిపక్వత, దేశభక్తి, వ్యక్తిత్వ విస్తారం, ప్రతి కూలతలును ఎదుర్కోవడం, ఆధ్యాత్మిక అనుభూతులు పెం చడమే లక్ష్యంగా పాఠశాల బాలలకు సైనిక శిక్షణ తర హాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ గొడుగు కింద శాస్త్రీయ శిక్షణను అనాదిగా అందించడం జరుగుతున్నది. ప్రపంచ స్కౌట్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు, స్కౌట్ ఆఫీసర్లు, విద్యాలయాలు



ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నారు.

**భారత్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం :**
భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలను గుర్తిం చిన ఐరాస ప్రస్తుతిస్తూ "శాంతి దూత లేదా సందేశకులు"గా గుర్తించడం ముదావహం. భారత ప్రభుత్వ చొరవతో 1950లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం కావడంతో పాటు 1951లో ఆల్ ఇండియా గర్ల్స్ గైడ్స్ సంస్థ ఏర్పడింది. నేడు దేశవ్యాప్తంగా 57 లక్షల పిల్లలు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను పొందుతున్నారు. భారత్ స్కౌట్స్‌లో 3 – 5 ఏండ్ల పిల్లల్ని బన్నీస్‌గా, 5 – 10 ఏండ్ల విద్యార్థులను కబ్స్‌గా, 10–17 ఏండ్ల విద్యార్థులను స్కౌట్స్‌గా, 17–25 ఏండ్ల యువతను రేంజర్స్‌గా పిలవడం జరుగుతుంది.

**తెలుగు రాష్ట్రాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ :**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 18,510 మంది స్కౌట్స్, 15,150 మంది గైడ్స్‌గా శిక్షణ పొందుతుండగా, తెలం గాణలో 9,145 మంది స్కౌట్స్, 6,489 మంది గైడ్స్ శిక్షణ పొందుతున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఇతర విద్యార్థులతో పోల్చితే స్పష్టమైన గుణాత్మక తేడాను గమనించవచ్చు. బాధ్యత కలిగిన రేపటి పౌర సమాజ స్థాపనకు నేటి బాలలను తగు రీతిలో మలు చుకోవడానికి ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌లతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కూడా అమూల్య సేవలను అందించడం హర్షణీయం.

22 ఫిబ్రవరి రోజన "ప్రపంచ ఆలోచనా దినం లేదా వరల్డ్ థింకింగ్ డే"ను కూడా పాటించడం జరుగుతుంది.


## నోటి దురద.. రాజకీయ పైత్యం!
### రాజ్యాంగ ఆశయాలకు నాయకుల ఉరితాడు!

భారత రాజ్యాంగ పీఠికలో 'సౌభ్రాతృత్వం' అనే పదం అత్యంత పవిత్రమైనది. కానీ నేటి రాజకీయ వేది కలపై కనిపిస్తున్నది మాత్రం పచ్చి విద్వేషం, కుళ్లు, కుతంత్రం. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల 'రూప్ రేఖ వర్మ' కేసులో చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే, మన నాయకత్వ గణం ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతోంది. స్వేచ్ఛ అంటే నోటికి వచ్చినట్లు వాగ డం కాదు, సమానత్వం అంటే ప్రత్యర్థిని అథఃపా తాళానికి తొక్కడం అంతకంటే కాదు. రాజ్యాంగం మనకు ప్రసాదించిన అత్యున్నత విలువలను నేటి రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, ఓట్ల వేటలో బలిపీఠం ఎక్కిస్తున్నారు. సోదర భావం అనే పునాదిపై నిర్మితమైన ఈ దేశంలో, విభ జన రాజకీయాల విషపు గింజలు నాటుతూ, సమా జాన్ని నిలువునా చీలుస్తున్న వైనంపై సుప్రీంకోర్టు వేసిన మొట్టికాయలు ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేయాలి.

జస్టిస్ బి. వి. నాగరత్న, జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు పాలకుల వెన్నులో వణుకు పుట్టిం చాలి. "ప్రసంగానికి మూలం ఆలోచన" అని కోర్టు పేర్కొంది. అంటే, ఒక నాయకుడి మనసులో కంపు కొట్టే ఆలోచనలు ఉన్నంత కాలం, అతడి నోటి నుండి సుగంధం వస్తుందని ఆశించడం అత్యాశే అవు తుంది. నేటి రాజకీయాల్లో విమర్శల స్థాయి పాతా ళానికి పడిపోయింది. ప్రత్యర్థులపై బురద చల్లడం, కులమతాల మధ్య చిచ్చు పెట్టడం, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ఒక కళగా మారిపో యిం ది. అధికార దాహం కోసం దేశ ప్రయో జనాలను, సామాజిక సామరస్యాన్ని తాకట్టు పెడుతున్న నాయకులకు అసలు రాజ్యాంగం పట్ల కనీస గౌరవం ఉందా? అని సామాన్యుడు ప్రశ్నించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. చట్టాలు కేవలం బయటకు వచ్చే మాటలను మాత్రమే పట్టుకోగలవు, కానీ కుళ్లిన మెద ళ్ల నుండి పుట్టే విద్వేషపు ఆలోచనలను మార్చడం ఏ చట్టానికి సాధ్యం కాదు. ఇది కేవలం వ్యవస్థల వైఫల్యం కాదు, ఇది నాయకత్వ నైతిక పతనం.

ప్రస్తుత కాలంలో 'విద్వేష ప్రసంగాలు' అనేవి కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. అవి క్షేత్రస్థా యిలో మనుషుల మధ్య గోడలు కడుతున్నాయి, రక్తపాతానికి దారితీస్తున్నాయి. ఒక బాధ్యతాయు తమైన పదవిలో ఉండి, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అదే రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కడం కంటే నీచం మరొకటి ఉండదు. నాయకుల మాటలు సమాజాన్ని ఏకం చేసే అమృతంలా ఉండాలి కానీ, ప్రజల మధ్య చిచ్చు పెట్టే పెట్రోల్ లా మారకూడదు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదేళ్లకోసారి ఓట్లు వేయడం కాదు, ఒకరినొకరు గౌరవించుకోవడం. కానీ, అసెంబ్లీల నుండి పార్లమెంటు వరకు, గల్లీ రాజకీయాల నుండి ఢిల్లీ పీఠాల వరకు వినిపిస్తున్నది కేవలం విద్వేషపు అరుపులే. ఇవి వింటుంటే అసలు మనం ఒక నాగరిక సమాజంలో ఉన్నామా? లేక అనాగరిక అరణ్య కాలానికి వెనక్కి వెళ్తున్నామా? అనే సందేహం కలుగుతోంది. విభజించు.. పాలించు అనే పాతబడ్డ బ్రిటీష్ సూత్రాన్ని మన దేశ నాయకులు మరింత క్రూరంగా అమలు చేస్తున్నారు. వ్యవస్థల వైఫల్యం కూడా ఈవిద్వేష రాజకీయాలకు ఎరువు వేస్తోంది.

**పరిష్కారం ఎక్కడ ఉంది?.**
ఇది కేవలం న్యాయస్థానాల వల్లనో, కొత్త చట్టాల వల్లనో సాధ్యమయ్యేది కాదు. ప్రజల్లో చైతన్యం రావాలి. ద్వేషాన్ని పండించే నాయకులను ప్రజలు గల్లా పట్టుకుని ప్రశ్నించాలి. అభివృద్ధి, విద్య, ఆరో గ్యం వంటి అంశాల మీద కాకుండా, భావోద్వేగాల మీద రాజకీయం చేసే వారిని ఓటుతో కొట్టాలి. అప్పు డే ఈ రాజకీయ మురికి శుభ్రపడుతుంది. నాయ కులు తమ నోటిని అదుపులో పెట్టుకోవాలి, లేదంటే కాలమే వారికి గుణపాఠం చెబుతుంది. రాజ్యాంగ పీఠికలోని 'సౌభ్రాతృత్వం' అనే పదానికి అర్థం తెలి యని వారు దేశాన్ని పాలించే అర్హతను కోల్పోతారు. మాటల తూటాలతో సమాజాన్ని గాయపరచడం ఆపాలి. మన పిల్లలకు మనం విద్వేషం నిండిన దేశా న్ని కాకుండా, ప్రేమ మరియు గౌరవం ఉన్న సమా జాన్ని వారసత్వంగా ఇవ్వాలి. రాజ్యాంగ స్ఫూర్తి వర్ధి ల్లాలంటే నాయకుల మెదళ్లలో ఉన్న విద్వేషపు చెత్తను ముందుగా తుడిచిపెట్టాలి. అది జరగనంత కాలం, ఈదేశం రాజ్యాంగం కన్న కలలకు దూరంగానే ఉంటుంది.



**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
4-7-2026

రైతుసేవల ఉత్పత్తిదారులకు


# సిజిఐ సహకారం



**కొడంగల్, (సింగిడి):** రైతు సేవల ఉత్పత్తి దారుల కంపనీ లిమిటెడ్ కి సిజిఐ సంస్థ సహకారం మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మాటూరు గ్రామంలో 300మంది మహిళా రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సిజిఐ సంస్థ ప్రతినిధులు పి.కిరణ్ కుమార్,సంతాన గోపాల్ లు హాజరై మహిళా రైతులతో మాట్లాడి, సేంద్రియ వ్యవ సాయం పనితీరు, లాభాల గురించి వివరాలు తెలుసుకు న్నారు. మహిళా రైతుల అభిప్రాయాలు, ఉత్సాహం తెలుసు కున్న సిజిఐ ప్రతినిధులు వారిని అభినందిం చారు.మరింత తోడ్పాటును అందిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది తో మాట్లాడి డెయిరీ యూనిట్ల స్థాపనకురుణాలు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో మహిళా రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో కంపనీ జనరల్ మేనేజర్ మొహ్మద్ వసీం, మహిళా రైతు సంఘం అధ్యక్షురాలు నాగ మ్మ, వెంకట మ్మ, నర్సమ్మ, భీమమ్మ,అమూర్తమ్మ, సిబ్బంది అబ్దుల్ రజాక్, చంద్రకళ, నీళమ్మ,విశ్వజ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ ఉమా అంజన్ గౌడ్‌కు సన్మానం

**సన్మానించిన ఖానాపురం గౌడ సంఘం సభ్యులు**



**కోదాడ, (సింగిడి):** ఇటీవల జరిగిన కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన 30వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్‌ను ఖానాపురం గౌడ సంఘం సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. జిల్లా గౌడ సంఘం నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, గుండు వేలాద్రి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గౌడ సంఘం అభివృద్ధి, సంక్షేమానికి అంజన్ గౌడ్ ఎప్పటికీ అండగా నిలుస్తారని తెలిపారు. ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. సన్మానానికి స్పందించిన అంజన్ గౌడ్, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## యువకుడు ఆత్మ హత్య



**కల్వకుర్తి (సింగిడి):**కల్వకుర్తి పట్టణం విద్యానగర్ లోని భగత్ సింగ్ కాలనీలో ఉరివేసుకుని యువకుడు దేశం సాయి ప్రసాద్ రెడ్డి (26)ఆత్మ హత్య చేసుకున్న సంఘ టన శనివారం చోటుచేసు కుంది. రెండవ ఎస్ఐ రాజ శేఖర్ తెలిపిన వివరాలప్రకారం.. కల్వ కుర్తిమండల పరిధిలోని మార్చాల గ్రామా నికి చెందిన దేశం లింగారెడ్డి జ్యోతి దంప తులకు చెందిన కుమారుడు సాయి ప్రసాద్‌రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. మధ్యాహ్నం కాలనీలో అటుఇటు తిరిగా డని, ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకో వడం జరిగిందని రెండవ ఎస్సై తెలిపారు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని రెండవ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## డిప్యూటీ మేయర్‌కు సన్మానం



**కరీంనగర్, (సింగిడి):** యాదగిరి సునీల్ రావు కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భగత్ నగర్ లోని ఎలిప్యాడ్ గ్రౌండ్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉపేందర్, వెంకట్ రావు,బీమారి సత్యం,రామా గౌడ్, బొంతల ప్రవీణ్,రాజ్ ప్రభాకర్, రోహిత్,సాయి,చింటూ, కాలనీవాసులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో మౌలిక సదుపాయం

# కల్పించేందుకు కృషి

**సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్.**



**చేవెళ్ల (సింగిడి):** గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే తమ లక్ష్యం అని గ్రామ సర్పంచ్ బండ స్వరూప అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామ పంచా యతీ పాలకవర్గం వార్డు సభ్యుల సమావేశంను , సర్పంచ్ బండ సరూప మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావా లని, వాటిని పరిష్కరించే దిశగా సమన్వయంతో ముందు కెళ్లడానికి తాను ఎల్లప్పుడూ కృషిచేస్తానన్నారు.. గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు, సురక్షితమైన త్రాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యల వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలకూడదని, గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్య లను పరిష్క రించడమే తమ లక్ష్యం అని అన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణుగోపాల్ వార్డుసభ్యులు మహి పాల్ మహ మ్మద్ అప్సర్, కృష్ణ గౌడ్ కావ్య శ్రీలత విలేజ్ సెక్రటరీ అజీమ్ కారోబార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తా..

**చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి.**



**చేవెళ్ల (సింగిడి)::**చేవెళ్ల మున్సిపాలిటీ నూతన,చైర్ పర్సన్ గా ఎన్నికైన దేవర సమత వెంకటరెడ్డి,కౌన్సిలర్లు శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, తాళ్లపల్లి నర్సిములు లను, చేవెళ్ల నియోజకవర్గ ఎస్టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతం, పేద విద్యార్థుల చదువులకు తమ వంతు సహకారం అందిస్తామని సమతా వెంకటరెడ్డి హామీ ఇచ్చారని ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు.

## గృహ ప్రవేశాలకు హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి,(సింగిడి):** వనపర్తి పట్టణంలోని 9వవార్డుకు చెందిన యాపర్ల బోయ బీసన్న నూతన గృహ ప్రవేశానికి శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులకుశు భాకాంక్షలు తెలిపారు. శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన లెక్చరర్‌కురుమూర్తికి చెందిన నూతన గృహప్రవేశానికి నిరంజన్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులువనం రాములు, కౌన్సిలర్ శంకర్ నాయుడు, వడ్డే రమేష్, మధు. నజీర్, మన్యం నాయుడు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రావినారాయణరెడ్డినగర్ నుండి ప్రత్యేకబస్

**డిపో మేనేజర్ ఆంజనేయులు**





**కుత్బుల్లాపూర్, (సింగిడి):** జీడిమెట్ల ఆర్టీసీడిపోలో పనిచేస్తున్న డ్రైవర్ కండక్టర్లు ఇతర సిబ్బంది సమన్వ యము, ఐక్యత వలన డిపో లాభాల బాటలో నడుస్తుం దని మంచిఫలితాలు వస్తున్నా యని డిపోమేనేజర్ ఆంజనేయులు తెలిపారు. జీడిమెట్ల ఆర్టీసీ డిపో సాధిం చిన రెండు విజయాల అనంతరం మూడో విజయంగా మహదేవపూర్, దేవేంద్ర నగర్ సరిహద్దులోని రావి నారాయణరెడ్డి నగర్ ప్రజలకు సౌకర్యవంతంగాఉండే విధంగా ఉదయం సాయం త్రం వేళల్లో రావి నారాయణరెడ్డి నగర్ నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. శనివారం రవి నారా యణరెడ్డినగర్ నుండి ఉదయం 7గంటలకు రవి నారాయణరెడ్డినగర్ నుండి సికింద్రాబాద్, సాయం త్రం 9గంటలకు సికింద్రాబాద్ నుండి రావి నారా యణరెడ్డి నగర్‌కు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించి నట్లు తెలిపారు. జీడిమెట్ల ఆర్టీసీ డిపో వారు రావి నారాయ ణరెడ్డి నగర్ ప్రజల కోసం ఏర్పాటు చేసిన బస్సు సౌక ర్యమును స్థానిక జేఏసీ నేతలు శనివారం ప్రారంభమైన ప్రత్యేక బస్సును పూలు మామిడి తోరణాలతో అందంగా అలంకరించి మొదటి ట్రిప్పును ప్రారంభిం చుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ యాజమాన్యం జీడిమెట్ల డిపోమేనేజర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యమును ప్రయాణికులు సద్వినియోగంచేసుకొని ఆర్టీసీ సంస్థను అభివృద్ధి పథంలోకి నడు పుటకు మన వంతు సహకారం అందించే విధంగా కృషి చేయాలని ఈసందర్భంగా జేఏసీ నేతలు స్థానికులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో దయచేసి ఈ శుభవార్తను మీ బస్తీలు, కాలనీలు అన్నింటిలో పంచి ప్రతిఒక్కరికీ ఈ బస్ సౌకర్యం గురించి తెలియ జేయండి. కార్యక్రమంలో జేఏసీ నేతలు పిట్ల మల్లేష్, సంధ్య, పూలమ్మ,తదితర జేఏసీ నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పరిశీలనలో

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, (సింగిడి):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ సమీపంలో జరుగుతున్న మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు.పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే పనులను పూర్తి చేసి రైతులకు సమయానికి సాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా కీలకమని పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకం పూర్తయితే మండలంలోని అనేక ఎకరాలకు నీరు అందుబాటులోకి వచ్చి రైతులకు లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయం ఆధారంగా జీవించే కుటుంబాలకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరమని అన్నారు.స్థానిక రైతులు కూడా పనులు త్వరగా పూర్తి కావాలని కోరుతూ, సాగునీరు అందితే పంటలు బాగుంటా యని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు పనుల పురోగతిపై పూర్తి నివేదిక సమర్పించగా, నిర్ణీత గడువులో పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో ఊరెళ్ల ఎంపీపీ ఎస్ విద్యార్థులు ప్రతిభ



**చేవెళ్ల (సింగిడి)::** చేవెళ్ళ మండల స్థాయి క్విజ్ పోటీల్లో ఊరెళ్ల ఎంపీపీఎస్ విద్యార్థుల ప్రతిభ..వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో ఊరెళ్ల ఎంపీపీఎస్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి సాధించారు. శనివారం విజేతలకు ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కె.యాదగిరి, ఉపాధ్యాయులు కె.శేఖర్, ఎస్.వెంకటేశం, పి.ప్రవీణ్, పి.సునిత విద్యార్థులను అభి నందించారు. కార్యక్రమంలో అఖిల, ప్రసన్నలక్ష్మి, దీక్షిత, హర్షిత, వైశాలి, నవదీప్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కోట రాజబాపు



**మహాదేవపూర్ (సింగిడి)::** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామానికి చెందిన చేకూర్తి నరసమ్మ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోటరాజబాపు, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి లు పరామర్శించారు. శనివారం ఆమె దశదినకర్మలు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాలుగా అండగా ఉంటా మని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోతె నీలారాణి సాంబయ్య, వెంకట రాజ్యం, ముత్తయ్యపాటు పలువురు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో వైద్యశిబిరం





**వనపర్తి ప్రతినిధి,(సింగిడి):**వనపర్తి జిల్లా కేంద్రంలోనివర్తక సంఘం భవనంలో శనివారం డాక్టర్ మనోహర్ లోయ రాజస్థాన్ డాక్టర్లచేవైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు,నడుము నొప్పులు, తుంటి నొప్పులు, గ్యాస్ట్రో, బిపి, షుగర్, పక్షవాతంతోపాటు 100కు పైగా వ్యాధు లకు 5రోజులపాటు వైద్యం అందిస్తున్నామని వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుతోట రాఘవేందర్ తెలిపారు. వాసవి క్లబ్ జిల్లాఇంచార్జీ కొత్ర రామకృష్ణ మాట్లాడుతూ పాలమూరు, రాయచూరులో అక్కడ ఆర్యవైశ్యులు ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారని, పరీక్షలు చేసుకొనిడాక్టర్ల సూచనలు పాటించారని చెప్పారు. మన ఆరోగ్యం మనలోనే ఉంటుందని, యోగ,ధ్యానం, వాకింగ్ చేయాలని సూచించారు. వర్తక సంఘం అధ్యక్షులు పాలాదిసుమన్ మాట్లాడుతూ వనపర్తిలో వర్తక సంఘం భవనంలో వాసవి క్లబ్ ఆధ్వ ర్యంలోమెడికల్ క్యాంప్ నిర్వహించినందుకు ఆకుతోట రాఘవేందర్ క్లబ్ నిర్వాహకులను అభినందించారు. వర్తక సంఘం భవనంలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు కిరాణా వ్యాపారులు పాల్గొని తమ ఆరో గ్యాన్ని పరీక్షలు చేయించుకోవాలని, డాక్టర్లచే సూచనలు, సలహాలు పాటించాలని ఆయన కోరారు. ఎలాంటి మందులు మెడిసిన్ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వాసవి క్లబ్ నేతలు దాచ హరీష్, చిగుళ్లపల్లి కార్తిక్,గోల్డ్ క్లబ్ అధ్యక్షురాలు కొంపల రజిత, ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి రాధిక,కోశాధికారి ప్రశాంతి, లక్ష్మి వర్తక సంఘం నేతలు కొండ కిషోర్,వై.వెంకటేష్, దోమశివ, వర్తక సంఘం చేయించుకున్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేతతోనే కాంగ్రెస్ గెలుపు

**కాంగ్రెస్ గెలిచిన నైతిక విజయం బిజెపిదే... బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ**



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):**వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ గెలిచిన నైతికంగా విజయం సాధించింది భారతీయ జనతా పార్టీఅని బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ అన్నారు. శనివారం వనపర్తిజిల్లా కేంద్రంలోని భార తీయ జనతా పార్టీకార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ హాజరై మాట్లా డారు. వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ఓటర్లు భారతీయ జనతాపార్టీ అభ్య ర్థులను 33 వార్డులలో ఆశీర్వదించి పెద్దఎత్తున కమలం పువ్వుగుర్తుపై ఓటు వేయడం జరి గిందని, ఈ సందర్భంగా ఓటర్లకు బిజెపి తరపునకృతజ్ఞతలు తెలియజేస్తున్నా నని చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతి పక్ష బీఆర్ఎస్ పార్టీలు 31 వార్డులకే పరిమి తమయ్యాయని, బిజెపి మాత్రం33 వార్డుల్లో పోటీ చేసిందని చెప్పారు. 17 వ వార్డులో దుప్పల్లి నిర్మలనారాయణ 260 ఓట్ల మెజారిటీ, 26వవార్డులో ఎం.విజయ సాగర్ 34 ఓట్లమెజార్టీతో గెలుపొందడం జరిగిందని తెలిపారు. 10వతేదీ సాయంత్రం వరకుబిజెపి అభ్యర్థులు దాదాపు 12 వార్డుల్లో గెలవబోతున్నారనే ఇంటలిజెన్స్ సమాచారంతో కాంగ్రెస్ పార్టీ తెల్లవారు జా మున 3గంటల నుండి 5:30 వరకువిద్యుత్ సరఫరా నిలిపివేసి పెద్ద ఎత్తున డబ్బులు పంపిణీ చేసిందని, ఓటుకురూ. 4000 నుండి రూ. 8000 వరకు పంపిణీ చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ కౌన్సి లర్లు గెలవకపోతే వార్డుల్లో అభివృద్ధి జరగ దని, స్కీములన్నినిలిపివేస్తారని ఓటర్లను బెదిరించి ఎక్కువ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీగెలిచినా బిజెపి పార్టీదే నైతిక విజయమని పేర్కొన్నారు. 4,13,24,28,29,32వార్డుల్లో స్వల్ప తేడాతో బిజెపి కౌన్సిలర్లు ఓడారని, ఓటమికి అధైర్యపడకుండా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు అయ్యేవరకు నిరంతరం ప్రజల పక్షానపోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అసమ్మ తికౌన్సిలర్లు బిజెపి వైపు రావాలనుకుంటే బిజెపి పార్టీ తలుపులు తెరిచేఉంచామని, రాబోయే రెండు నెలల్లో వనపర్తి పట్టణం, నియోజకవర్గంలో పెద్దఎత్తున పార్టీలోకి చేరికలు జరగబోతున్నా యని చెప్పారు. 2029 శాసనసభఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈసమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, 26వ వార్డుకౌన్సిలర్ ఎం. విజయసాగర్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే, బంగారు భవిష్యత్

**రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.**

**ఏఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1200 మంది విద్యార్థులకు, ఎగ్జామ్ కిట్స్ పంపిణీ**





**చేవెళ్ల(సింగిడి):** విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై పెద్ద చూపితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరో దించ వచ్చు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల నియోజక వర్గం షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్, మన్మరి, షాబా ద్, తాళ్లపల్లి, హోలీ స్పిరిట్, షాబాద్ కేజీ బీవీ, నవజీవన్‌స్కూల్,బాయ్స్ హైస్కూల్, శ్రీ చైతన్య స్కూల్, పోతుగల్ స్కూల్, ధ్యానహిత, మోడల్‌స్కూల్, హైతబాద్ మోడల్ కళాశాల,సోషల్ వెల్ఫేర్ కళా శాల పదవ తరగతి విద్యార్థులకు (ఏ ఎంఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో" ఏ ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరామ్ ఆధ్వ ర్యంలో 1200 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరై ట్రస్ట్ చైర్మన్ అభిరామ్, స్థానిక నాయకులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులు ఉన్నత లక్ష్యాలను ఉంచుకొని ఏకా గ్రతతో చదవాలని, శ్రద్ధ వహించి చదివితే మంచి ఫలితాలు వస్తాయని, టీవీ మొబైల్ ఫోన్లు సోషల్ మీడియాను పక్కన పెట్టి, చదువు పై శ్రద్ధ వహించి ఏకాగ్రతతో చదవాలని, అన్నారు. చదు వుపై శ్రద్ధ చూపితే భవిష్యత్తు బంగారు నయం అవుతుందని సూచించారు. నేటి నుంచి పరీక్ష రాసి విద్యార్థులు సమ యాన్ని వృధా చేయకుండా చదువుపై శ్రద్ధ వహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖ రాలను అధిరోహించవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో సీఐ కాంత రెడ్డి, గుడిమ ల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, మహేందర్ గౌడ్, రాజేందర్ రెడ్డి, చెన్నయ్య, నాయకులు సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రఫీక్, సూర్య, శ్రీనివాస్, నరేందర్, శేఖర్, అశ్విని, గౌరీశ్వర్, (ఏ ఎమ్ ఆర్ టీం ) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు నాణ్యమైన వైద్యసేవల్లో నిర్లక్ష్యం సహించం

**మేడిపల్లి పీహెచ్‌సీపై కలెక్టర్ సత్యశారద ఆకస్మిక తనిఖీ**





**నల్లబెల్లి,(సింగిడి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మందుల నిల్వలు, ల్యాబ్ సేవలు, సిబ్బంది హాజరు పై సమగ్ర సమీక్ష రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడ దని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. శనివారం నల్లబెల్లి మండలంలోని మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించిన ఆమె, అక్కడి వైద్యసేవల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, సమయపాలనలో లోపాలు లేకుండా విధులకు హాజరవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు గ్రామీణ ప్రజలకు ప్రధాన ఆధారంగా ఉన్నందున, బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఫార్మసీ విభాగంలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి, అత్యవసర ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మందుల కొరత కారణంగా రోగులు ఇబ్బందులు పడకూడదని స్పష్టం చేశారు.ల్యాబ్ విభాగంలో నిర్వహిస్తున్న రక్తపరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షల ఫలితాలు వేగంగా అందేలా సదుపాయాలు మెరుగుపర చాలని, అవసరమైతే అదనపు పరికరాలు సమకూర్చాలని సూచించారు. రోగులకు సమయానికి నిర్ధారణ అందితేనే సరైన చికిత్స అందించగలమని పేర్కొన్నారు.పీహెచ్‌సీ పరిధిలోని రాంపూర్ గ్రామం లోని సబ్‌సెంటర్‌ను పరిశీలించారు. అక్కడి మౌలిక వసతులు, సిబ్బంది హాజరు, సేవల అమలు పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణలో ఎటువంటి లోపం ఉండకూడదని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడైన లబ్దిదారునికి చేరేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ తనిఖీలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు అన్యాయం

**బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్‌చారి**



**కల్వకుర్తి,(సింగిడి):** చలో గాంధీ భవన్ ముట్టడికి బయలుదేరుతున్న బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్కు తరలించాడం అన్యాయం అని బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ఏఐ గ్లోబల్ సమ్మిట్ లో దేశాన్ని అగౌరపరిచే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు వ్యవహరించిన తీరుకు నిరసనగా బీజేవైఎం చలో గాంధీ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. శనివారం బీజేవైఎం పిలుపుమేరకు చలో గాంధీ భవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారని తెలిపారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా వెళుతున్న తమని అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు దేశంపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారి, కుంభం చందు ముదిరాజ్, మాయని రాజశేఖర్, కేతవత్ వంశీ, దేవర్ల మహేష్, డేరంగుల శివ, సురేష్, నవీన్, చైతన్య, శ్రీకాంత్, అరవింద్ రెడ్డి, వి.నరేష్, శివ కృష్ణ, సాయి, లక్ష్మీనరసింహా, వినయ్, రాజ, రఘు, తదితరులున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు స్వాధీనం - కేసు నమోదు



**అశ్వాపురం, (సింగిడి):** శనివారం తెల్లవారు జామున అశ్వాపురం టీడీపీ సెంటర్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు నుంచి మొరంపల్లి బంజర కు అక్రమంగా వాహనంలో బంధించి తరలిస్తున్న పశువులను స్వాధీనం చేసుకున్నా రు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న పశువులను పాల్వంచ గోశాలకు తరలించారు ఈ విషయంపై అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల రవాణా విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

## యువకుడు ఆత్మహత్య



**అశ్వాపురం,(సింగిడి):** మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సున్నం జయంత్ (22) అనే యువకుడు మనస్థాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. జయంత్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబానికి ఆధారంగా ఉన్నాడు. ఘటన విషయం తెలుసుకున్న వెంటనే అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. యువకుడి అకాల మరణంతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## గుడుంబా పట్టివేత



**మహదేవపూర్ (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్‌మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు నిషేధిత గుడుంబావిక్రయిస్తుండగా పట్టుకున్నట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన వావిలాల లక్ష్మి, బీసుల జయ,శ్యామల, యశోద, మీనుగు కేశవ్, జీడి సమ్మయ్య అనే వ్యక్తుల వద్ద నుండిసుమారు 40లీటర్ల గుడుంబ స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం



**మహాదేవపూర్ (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యను విద్యుత్ అధికారులు వెంటనే గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ బిగించి సమస్యను పరిష్కరించారు. గ్రామ పరిధిలో విద్యుత్ సమస్య ఉందని తెలుసుకున్న సర్పంచ్ నీర్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ సమ్మయ్య లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళగా వారు వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడం పట్ల పట్ల విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ లైన్ ఇన్స్పెక్టర్ సదానందం, ఏ ఎల్ ఎం రాజు,విద్యుత్ సిబ్బందికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్, వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

### దాతృత్వం చాటుకున్న తహసిల్దార్ వెంకట్ రెడ్డి
### 10 ఫలితాల్లో మొదటి స్థానం నిలవాలి... ఎమ్మార్వో





**జమ్మికుంట,(సింగిడి):** జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ ప్రభుత్వ పాఠశాలకు మండల తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి విద్యార్థులకు ఫర్నిచర్ తో పాటు శుద్ధమైన నీటి కోసం వాటర్ ప్యూరిఫై అందించి తన దాతృత్వాన్ని చాటుకు న్నారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన తహసిల్దార్ వెంకట్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి జిల్లాలోని మొదటి స్థానంలో నిలవాలని కోరారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ చదువుకో వాలని అర్థం కాని ప్రశ్నలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి వారికి ఫర్నిచర్ తో పాటు స్వచ్ఛమైన నీరు త్రాగడానికి వాటర్ ప్యూరిఫై అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం మండల విద్యాధికారి మంతెన హేమలతతో కలిసి వాటర్ ప్యూరిఫై నీ ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల తో మాట్లాడుతూ, భయాన్ని వదిలేసి ధైర్యంగా పరీక్షలు రాయాలని తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి మంతెన హేమలత మాట్లాడుతూ, పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని మీకు కావలసిన సౌకర్యాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వాటిని వినియోగించుకొని చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తోపాటు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ల పట్టణ కేందములో ని సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా నేడు 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చేవెళ్ల విద్యుత్ ఏఈ రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....చేవెళ్ల మున్సిపల్ కేం ద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలలో లైన్ షిఫ్టింగ్ ఉన్నందున చేవెళ్ల టౌన్‌లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. చేవెళ్ల టౌన్ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాదేవపూర్(సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని సూరారం పెద్దంపేట మహాదేవపూర్ సబ్ స్టేషన్‌పరిధిలోని గ్రామాలకు ఆదివారం సాయంత్రం విద్యుత్ సరఫరా లో అంతరాయంఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. మహాదేవపూర్ సూరారంపెద్దంపేట. సబ్ స్టేషన్ల మరమ్మత్తుల దృష్ట్యా సాయంత్రం 3 గంటల 30 నిమిషాలనుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్‌వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో కోరారు.


### కమ్యూనిస్టుల కంచుకోటలో
# బిజెపి పాగా... బంగ్లా



**అమరచింత, (సింగిడి):** ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా ఇతర పార్టీకి చెందిన కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి అక్రమ మార్గంలో కాం గ్రెస్ ప్రభుత్వం అమరచింత చైర్పర్సన్ పీఠాన్ని కైవసం చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలం కిష్టం పల్లి గ్రామంలో మున్సిపాలిటీలో గెలిచిన ముగ్గురు కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎనిమిదో వార్డు కౌన్సిలర్ ఎం రాజు 9 వ వార్డు కౌన్సిలర్ వివిధ విష్ణువర్ధన్ పదో వార్డు కౌన్సిలర్ ఉషన్న లను బిజెపి మండల, రూరల్ అధ్యక్షులు మల్లారెడ్డి, మంగ లావణ్య ఆధ్వ ర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమానమైన సీట్లను ఇవ్వలేద న్నారు. కాంగ్రెస్ కు మూడు బిజెపికి మూడు బిఆర్ఎస్ కు మూడు ఒక స్థానం సిపిఎంకి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్యానల్ లేకున్నా బిఆర్ఎస్ కౌన్సిలర్ ను డబ్బుకు ప్రలోభ పెట్టి మంత్రి ఓటుతో అక్రమ మార్గంలో చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ పదవులు దక్కించుకున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడే మంత్రి వచ్చి హామీలు గుప్పిస్తారని ఎన్నికల తర్వాత మంత్రి అడ్రస్ లేకుండా పోతారని ఆరోపించారు. బిజెపి కౌన్సిలర్లు డబ్బుకు లొంగక పోవడంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒకరిని డబ్బులు ఇస్తామని ప్రలోభ పెట్టి ఆ కౌన్సిలర్ మద్దతు తో అక్రమార్గంలో పీఠం ఎక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేశారని మండిపడ్డారు. కమ్యూనిస్టు కంచుకోటలో భారతీయ జనతా పార్టీ బాగా వేసిందని ఆ పార్టీ కోరలు పీకి రెండు స్థానాలు ఉన్న ఆ పార్టీకి ఒక స్థానానికే పరిమితం చేసి తమ మూడు స్థానాలకు ఎగబాకుమని వచ్చే ఎన్నికల్లో బిజెపికే ప్రజలు అధికారం కట్టబెడతారని ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్కు రానున్న రోజుల్లో ప్రజల నుంచి చీత్కారాలతో పాటు ఓటమిని చవి చూడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్ర నాయక్ తండా సర్పంచ్ కృష్ణయ్య సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు భీమ్ రెడ్డి రాజేందర్ రెడ్డి కురువ హరీష్ రఘు సురేందర్ మంగ అంజి తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ తొలి విద్యామంత్రి అబుల్ కలాం

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 --- ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఆయన అసలు పేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలం పేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/మౌలానాల వంశం నుండి వచ్చారు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారత దేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు.



1890 లో అయన తమ కుటుంబంతో కలకత్తా వచ్చారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నారు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందారు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశారు. స్వయంగా కవి సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశారు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించారు.

1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినారు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించారు.

ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వ విద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలు స్థాపించ బడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును "జాతీయ విద్యా దినోత్సవం"గా నిర్ణయించింది.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశారు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చారు.

ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్మేతారు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు.

గాంధీజీ ఆయనను "భారత ప్లాటో" అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# బహుముఖ ప్రజ్ఞాశాలి మిక్కిలినేని

### జానపద కళాప్రపూర్ణ మిక్కిలినేని వర్ధంతి

మిక్కిలినేని గా సుపరిచితులైన మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి (జూలై 7, 1916 – ఫిబ్రవరి 22, 2011) ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలంలోని లింగాయ పాలెంలో 1914, జులై 7న జన్మించారు. కోలవెన్నులో అమ్మమ్మ దగ్గర పెరిగిన ఆయన నాటకాలపై మక్కువతో రంగస్థలం వైపు మళ్లారు. జానపద కళారూపాలతో ప్రభావితులై కపిలవాయి రామనాథశాస్త్రి శిష్యులైనారు. జానపద, పౌరాణిక నాటకాల్లో పురుష, స్త్రీ పాత్రలను

> పౌరాణిక, జానపద సాంఘిక నాటకాలలో స్త్రీ పాత్రలు పోషించి, అందరి మన్ననలను పొంద గలిగిన ప్రముఖ తెలుగు రంగస్థల, సినిమా నటుడు మిక్కిలినేని. అయితే రాధాకృష్ణ మూర్తి, చాలా మందికి చలన చిత్ర నటుడిగా తెలుసు. కొద్ది మందికి రంగ స్థల నటుడిగా తెలుసు. మరికొంత మందికి స్వాతంత్ర్య సమర యోధునిగా, నిజాం వ్యతిరేక ఉద్యమ కారునిగా తెలుసు. ఇంకొంత మందికి గ్రంథకర్తగా తెలుసు. కొందరికే కమ్యూనిస్టుగా బాగా తెలుసు. అందుకే "బహుముఖ ప్రజ్ఞాశాలి". అన్న మాటకు నిలువుటద్దంగా నిలిచారు మిక్కిలినేని.

ధరించి ప్రేక్షకులను ఆకట్టు కున్నారు. బ్రిటిష్ పాలకుల వ్యతిరేక పోరాటాలు చేశారు. హేతువాద ఉద్యమాలలో క్రియాశీల కార్యకర్తగా ఎన్నో ఉద్యమాలను నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సహాయ పడ్డారు. అన్యాయం జరుగుతున్న చోట న్యాయ పోరాటం చేయాలని గళం విప్పిన ఆయన...ప్రజానాట్య మండలికి వ్యవస్థాప సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. స్వాత్రంత్ర పోరాటాల్లో పాల్గొని ఐదుసార్లు జైలుకు వెళ్లారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిజాం పాలనకు వ్యతిరేకంగా కొంతకాలం పోరాడారు.

పల్నాటి యుద్ధం, బొబ్బిలి యుద్ధం, కాటమరాజు కథ తదితర 30 చారిత్రక, జానపద కళారూపాల ద్వారా ప్రజలను సమీకరించిన ప్రజానాట్య మండలి 1940లలో నిషేధానికి గురైంది. ఫలితంగా కొందరు సినీ రంగాన్ని ఆశ్రయించారు. వారిలో మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి వంటి ముఖ్యులున్నారు. సహజంగా సినిమా రంగంపై ఆసక్తితో మిక్కిలినేని అలా ఆ దారి పట్టారు. ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు తండ్రి కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం వహించిన 1949లో 'దీక్ష' సినిమాతో సినిమా కెరీర్‌ని మొదలు పెట్టారు మిక్కిలినేని. 1949లో కేఎస్ ప్రకాశ రావు దీక్షతో మొదలై బాలకృష్ణ సినిమా భైరవద్వీపం వరకూ 400లకు పైగా తెలుగు చిత్రాల్లో నటించి, పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో భిన్న విభిన్న పాత్రలు ధరించారు.

ఐదుసార్లు జైలుకు వెళ్లిన స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్టు. గ్రంథాలయ, హేతువాద ఉద్యమాలలో క్రియాశీల కార్యకర్త, నాటకరంగ నటులు, 'ఆంధ్రుల నటరత్నాలు' తదితర రచనలను చేసినవారు, ప్రజానాట్య మండలి వ్యవస్థాపక సభ్యులు, 'తెలుగువారి జానపద కళారూపాలు' గ్రంథ రచయిత. 'మన పగటి వేషాలు', 'ఆంధ్రుల నృత్యకళావికాసం' తదితర పరిశోధనాత్మక గ్రంథ రచయిత మిక్కిలినేని. ఆయన వంటి నూనూగు మీసాల కుర్రాళ్లను అప్పటి సంక్షుభిత సమాజం రాటుదేల్చింది. అంతర్జాతీయంగా ఫాసిస్టులకు, దేశీయంగా బ్రిటిష్ – నైజాం నియంతృత్వానికి, ఆంధ్ర ప్రాంతంలో జమీందారీల అణచి వేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ రూపొందించిన కళాసైన్యం ప్రజానాట్య మండలి. ఆ వాతావరణంలో భార్య సీతా రత్నాన్ని మిక్కిలినేని ఎనభై ఏళ్లనాడు నాటక రంగానికి పరిచయం చేసిన ప్రజా కళాకారులు.

కపిలవాయి రామనాథ శాస్త్రి శిష్యరికంలో 'మిక్కిలినేని' ఇంటి పేరుగల వారికి గర్వకారణంగా బహుముఖంగా ఎదిగి, ఫిబ్రవరి 22, 2011 తేదీన మంగళవారం మిక్కిలినేని విజయవాడలో తన 95వ ఏట మరణించారు.

నాటక రంగానికి చెందిన 400 మంది కళాకారులను 'నటరత్నాలు' శీర్షిక ద్వారా తెలుగు పాఠకులకు పరిచయం చేసిన ప్రత్యేకత మిక్కిలినేనిదే. వీధినాటకాలు – జముకుల కథలు – బుర్రకథలు ప్రదర్శిం చిన పాత రోజులను మరవ కుండా, పాత స్నేహితాలను పునరావిష్క రించుకుంటూ తెలుగు నేల నాలుగు చెరగులా తిరిగి స్వయంగా తెలుసుకున్న సమాచారంతో 'ఆంధ్ర నాటకరంగ చరిత్ర' రచించారు.

నటరత్నాలు (1980, 2002) ఆంధ్ర నాటకరంగ చరిత్ర, తెలుగువారి జానపద కళా రూపాలు, ప్రజా పోరాటాల రంగస్థలం, ఆంధ్రుల నృత్య కళా వికాసం, తెలుగు వారి చలన చిత్ర కళ తదితర రచనలు చేశారు.

నాటకాల్లో అనుభవం ఉండటంతో ఏ పాత్ర ఇచ్చినా ఆయన లీనమై నటించే వారు. దీంతో దర్శక నిర్మాతలు ఆయన కోసమే ప్రత్యేకంగా పాత్రలు రాసేవారు. ఐదు దశాబ్దాలపాటు సినీరంగంలో సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలను పోషించిన ఆయన సుమారు 400 చిత్రాలలో నటించారు. భైరవద్వీపం ఆయన చివరి చిత్రం. నందమూరి తారక రామారావుతోనే ఏకంగా 150 సినిమాల్లో నటించడం ఓ రికార్డు. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి మరణంతో జీవించి వున్న తెలుగు సినీ కళాకారుల్లో తానే పెద్ద" అన్నారు డా. అక్కినేని నాగేశ్వరరావు. నాటక రంగానికి, జానపద కళలకు వీరు చేసిన సేవలకు ఆంధ్ర విశ్వ విద్యాలయం కళా ప్రపూర్ణ పురస్కార మిచ్చింది. తెలుగు విశ్వ విద్యాలయం ఎన్. టి. ఆర్ ఆత్మగౌరవ పురస్కారంతో ఆయనను సన్మానించింది. 1999లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం లభించింది.


**- రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**



ప్రభాతవన
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
4-7-2026

# ప్రజాసేవలో మేటి జెట్టి ఈశ్వరీబాయి

ఆమె బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడలలో నడిచిన ధీర వనిత. రాజకీయాలలో నైతిక విలువల కోసం ఉద్యమించిన నిజాయితీ పరురాలు. ఉత్తమ శాసన సభ్యురాలు, నిరాడంబ రతకు, నిస్వార్థ సేవకు ప్రతిరూపం. దేశభక్తి, ప్రజాసేవ, మహిళా ధ్యేయం ఆమె దృక్పథం. అంచెగొండి అధికారులకు సింహ స్వప్నం. భారతీయ రిపబ్లికన్ పార్టీ నాయకురాలిగా, అంబేద్కరు వాదిగా, దళిత సంక్షేమ కర్తగా, సమాజ సేవకురాలిగా సుపరిచితులు. ఆమే జెట్టి ఈశ్వరీ బాయి. ఆమె పోరాట పటిమ చరిత్రలో అద్వితీయం, అనితర సాధ్యం.



పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో సామాజిక సేవారంగంలో గణనీయ మైన కృషి సలిపిన వారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. తరతరాల నుంచి సమాజంలో పీడనకు గురి అవుతూ, బానిసత్వంలో మగ్గుతూ అణగారిన ప్రజలకు విముక్తి కలిగించ దానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఈశ్వరీబాయి తన బాల్యం నుంచి స్త్రీ, పురుషుల మధ్యకులాలు, మతాల మధ్య ఈ అంతరాల గురించి ఆలో చించేది, మదన పడేది. ఉద్యమం చేయడం, పోరాడ కుండా, ఆత్మగౌ రవంతో ప్రజలకు ఏదీ దక్కదని అర్థం చేసుకుని ప్రజలను అందుకు సన్నద్ధం చేసేది. చిన్న, సన్నకారు రైతుల సమ స్యలు, రైతు కూలీల కనీస వేతనాలు, ఎస్సీ, ఎస్టీలకు బంజరు భూములతో పాటు ఇండ్ల స్థలాల కేటాయింపు, చేనేత, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆరోజుల నాయ కత్వంలో ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఈశ్వరీబాయి 1918, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదు లోని చిలకల గూడలో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామ స్వామి. ప్రాథమిక విద్య ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో, అనంతరం కీస్ హైస్కూలులో ఉన్నతవిద్య చదువుకు న్నారు. ఆమె వివాహం 13వ ఏటనే పూణే లోని ఒక సంపన్న కుటుంబా నికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనారాయణతో జరిగింది. ఆమెకు ఒక కూతురు పుట్టిన అనంతరం భర్త చనిపోగా, ఈశ్వరీ బాయి కూతుర్ని తీసుకొని హైదరా బాదులోని పుట్టింటికి తిరిగి వచ్చారు. తన కాళ్ళపై తాను నిలబడి, సాంఘిక అభ్యుదయానికి కృషి చేశారు. చిలకలగూడ లోని మురికివాడలకి వెళ్లి వయోజనులకు చదువు చెప్పేవారు ఈశ్వరీబాయి అక్కడ ఓ బోర్డు పెట్టి, ఓ వరండాలో అందరినీ జమచేసి చదువు చెప్పేవారు.

భర్త చనిపోయి పుట్టింట్లో ఉన్నా ఈశ్వరీబాయి ఎవరిమీదా ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించారు. మెట్రిక్ పాసై పరోపకారిణి అనే ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయ రాలిగా వృత్తి జీవితం ప్రారంభిం చారు. ఆ పాఠశాలలో పనిచేస్తూనే కొందరు సంపన్న కుటుంబాల పిల్లలకు బోధనా తరగతులను నిర్వహించేవారు. స్వంత డబ్బు తోనే గీతా ప్రైమరీ స్కూలు, గీతా మిడిల్ స్కూలు అనే విద్యా సంస్థలను ప్రారంభించారు. ఈశ్వరీ బాయికి తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో మంచి పరిజ్ఞానం ఉండేది. హైదరాబాదు ప్రజలలో కలిసి పనిచేయడానికి బహుభాషా పరిజ్ఞానాన్ని ఆమె సద్వినియోగ పరుచుకున్నారు. ఎవరు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే సమాధాన మిచ్చేవారు. అలా అందరికీ ఆత్మీయు లయ్యారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూనే, సాంఘిక సేవలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాలపు సభ్యురాలుగా, చాలా కార్యక్రమా ల్లో పని చేశారు.

1951లో హైదరాబాదు - సికింద్రా బాదు నగర పురపాలక సంఘానికి ప్రజాస్వామ్య రీతిలో తొలిసారిగా ఎన్నికలు జరగగా, ఆమె చిలకల గూడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి, విజయం సాధించారు. కౌన్సిలరుగా మురికివాడల్లో మంచి నీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పా ట్లు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. కార్మికు లకు ఇళ్లస్థలాలను ఇప్పించారు. మున్సిపల్ కౌన్సిల్‌గా అక్షేపించని లేకుండా అహర్నిశలు శ్రమించారు. కౌన్సిలరుగా రెండు పర్యాయాలు పని చేశారు.

వెను కటి హైదరాబాద్ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల ప్రజల సంక్షేమానికి 1950లో షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ అనే కొత్త కమిటీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఏ.పి. షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ గా రూపొందింది. దీనికి ఈశ్వరీ బాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఐదు లక్షల మంది అనుయాయులతో బౌద్ధ ధమ్మ దీక్ష స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కీలక పాత్ర పోషించారు.

తెలంగాణ ప్రజా సమితిలో ఆమె కీలక పాత్ర పోషించారు. దానికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆమె ఉధృతం చేశారు. 1970లో తెలంగాణ ప్రజా సమితి 10 లోక్‌సభ స్థానాలను కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రజాసమితి నాయ కులు పదవులకు ఆశపడి తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేశారు. ఆ సందర్భంలో ఈశ్వరీబాయి 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి'ని స్థాపించి తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని నిలబెట్టి నిఖార్సైన తెలంగాణ వాది అనిపించారు. తాను నమ్మిన సిద్ధాంత కోసం ఎంతవరకైనా పోరాడే తత్వం ఆమె సొంతం. తెలంగాణ అంశంపై సభలో జరిగిన చర్చలలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యా యాలపై గణాంకాలతో వివరించే వారు. ముల్కీ రూల్స్ ఉల్లంఘనను గర్హించారు. ఈశ్వరీబాయి కొంతకాలం మహిళా, శిశు సంక్షేమ బోర్డుకు అధ్యక్షు రాలిగా ఉన్నారు. 1952 నుండి 1990 వరకు నాలుగు దశాబ్దాల పైగా ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ దళిత ప్రజలు, వెనుకబడిన, బలహీ న, బడుగువర్గాల, మహిళల అభ్యు దయానికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి వాటిని అమలు జరిపారు. ఈశ్వరీ బాయి జ్ఞాపకార్థం ట్రస్టు, నర్సింగ్ కాలేజి నిర్వహించ బడుతున్నా యి. ఈశ్వరీబాయి ఏకైక పుత్రిక జె. గీతారెడ్డి. ఆమెను వైద్య విద్యలో ఉన్నత విద్యాభ్యాసం చేసి, విదేశాలలో ఉన్నత చదువులు చదివించి డాక్టర్ని చేశారు. తన వలెనే తన కూతురు కూడా సమాజ సేవలో పాల్గొనాలని ఆమె అభిలషించారు. గీతారెడ్డి రాష్ట్ర మంత్రిణిగా పనిచేశారు. ఈశ్వరీబాయి క్యాన్సర్ వ్యాధికి గురై 1991, ఫిబ్రవరి 24 వ తేదీన హైదరాబాదులో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

# యువత ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్..

## జమ్మికుంటలో పలు దుకాణాల ప్రారంభోత్సవం..






**జమ్మికుంట, (సింగిడి) :** యువత ఉపాధి మార్గాలను ఎంచుకొని జీవితంలో స్థిరపడాలని అప్పుడే వారు కన్న కలలు సాకారం అవుతాయని జమ్మి కుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణం లో రైట్ ఛాయిస్ మొబైల్ సర్వీస్ సెంటర్ తోపాటు ఎంఆర్ఎఫ్ టైర్స్ షాప్ ని ఆయన ప్రారంభించారు. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా తమ వ్యాపార సాంప్రదాయాన్ని విస్తరిం చుకొని నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. జీవితంలో స్థిరపడాలంటే ఉద్యోగం ఒక్కటే అక్కర్లేదని బ్రతుకుతెరువు కోసం అనేక మార్గాలు ఉన్నాయని ముఖ్యంగా చదువుకున్న విద్యార్థులు యువకులు వ్యాపారం దిశగా అడుగులు వేస్తే జీవితంలో స్థిరపడవచ్చు అని అన్నారు. వ్యాపారంలో మెలకువలు నేర్చుకొని అభివృద్ధి చెందుతే మరో నలుగురికి ఉపాధి కల్పించిన వారు అవుతారని వ్యాపారస్తులకు అండగా జమ్మికుంట మున్సిపాలిటీ ఉంటుందని వారికి కావలసిన సదుపాయాల ఏర్పాటుకు సహకరిస్తామని చైర్మన్ తెలిపారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధి తమ లక్ష్యం అని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వ్యాపారంలో నిబద్ధత ఉండాలని నిజాయితీతో కూడిన వ్యాపారంతో ముందుకు వెళితే ప్రతిఫలం ఉంటుందని తెలిపారు. నమ్మకమే పెట్టుబడిగా వ్యాపారాలను విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకర రమేష్ కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ సిహెచ్ సునీల్ పొనగంటి విష్ణు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య సింహాద్రి అప్పన్న సత్యం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తా

## ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కల్వకుర్తి, (సింగిడి) :** కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ లు సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని సన్మానించారు. అనంతరం మంత్రి చైర్మన్, వైస్ చైర్మన్ లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని వారు మంత్రిని కోరారు. దాంతో మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# దొంతపూర్‌లో ప్రీ-ప్రైమరీకి ప్రోత్సాహం

## విద్యాసామగ్రి పంపిణీ ఎంఈఓ సీతా లక్ష్మీ



**ధర్మపురి (సింగిడి) :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా మండలంలోని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించారు. ఇందులో భాగంగా దొంతపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగామండల విద్యాధికారి (ఎంఈఓ) సీతా లక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ప్రతి బడిఈడు బాలబాలిక ప్రభుత్వ పాఠశాలలోనే చేరేలా తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నమోదు శాతాన్ని పెంచడంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రీ--ప్రైమరీ విద్యార్థులకు వివిధ రకాల విద్యా సామాగ్రి, ఆటవస్తువులు, నాణ్యమైన యూనిఫాం దుస్తులు, బెల్టులు, చెప్పులు, పాఠ్యపుస్తకాలు, అధ్యయన సామగ్రి పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక గదిని రంగులతో అలంకరించి చిన్నారులకు ఆకర్షణీయ వాతావరణం కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి సుద్దాల స్వరూప--లక్ష్మణ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఉపాధ్యాయులు, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ రాయికంటి సుకన్య, సిఆర్పి రాజ్‌కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలి..



**పాలేరు (సింగిడి) :**గ్రామాభివృద్ధి కి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని బైరవునిపల్లి సర్పంచ్ గుండపనేని లక్ష్మణావు కోరారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పంచాయతీ ని ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల ను ప్రతీ ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో తోడ్పాటు ను అందించేందుకు ప్రతీ ఒక్కరూ పన్నులు చెల్లించాలని కోరారు. ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కడారు వెంకటేశ్వరరావు, పోలంపల్లి పిచ్చయ్య. మరికంటి రమేష్, గండు సైదులు. యం.రత్నం, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్యంలు, ఆశా కార్యకర్తలు తదితరులు.

# ఆర్థిక అక్షరాస్యతతోనే భద్ర భవిష్యత్

## కేవైసీ నవీకరణ, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
## మామిండ్లవిరయ్యపల్లిలో అవగాహన కార్యక్రమం

**నల్లబెల్లి, (సింగిడి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామీణ ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు మామిండ్లవిర య్యపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏడాకుల సరోజన ,సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నల్లబెల్లి శాఖ మేనేజర్ నగేష్, బ్యాంక్ మిత్రు లు అడ్డగట్ల శంకర్, సంధ్య, ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్లు హైమావతి, సాయికుమార్, రమేష్, పంజరు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు తమ కేవైసీ వివ రాలను తప్పనిసరిగా నవీకరించుకో వాలని సూచిం చారు. కేవైసీ పూర్తి కాకపోతే ఖాతాలపై పరిమితులు విధించబడే అవకాశముందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమవుతున్న నేపథ్యంలో ఖాతాలను






సక్రమంగా నిర్వహించుకోవడం అత్యంత అవసరమని పేర్కొ న్నారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, ఓటీపీలు, లింకులు, క్యూఆర్ కోడ్లు వంటి వాటిని నమ్మరాదని సూచించారు. బ్యాంకు పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. డిజిటల్ లావాదేవీల సమయంలో పాస్‌వర్డ్‌లు గోప్యంగా ఉంచుకోవడం, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోకపోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని వివరించారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఆర్థిక అక్షరాస్యతతోనే కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, బ్యాంకింగ్ సేవలను సక్రమంగా,వినియోగించుకుంటే అభివృద్ధి సాధ్యమని నిపుణులు పేర్కొన్నారు.

# రజక కుటుంబంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చింతపల్లి, (సింగిడి) :**నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై జరిగిన అమానుష దాడిలో పసిపాప మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించిందనిబీఎస్పీ నియోజకవర్గ స్థాయి నాయకులు ప్రకాష్ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి తక్షణమే ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందిని తెలిపారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయాలి..

## ప్రభుత్వ ప్రకటన స్వాగతం.. ప్రత్యేక కమిటీతో గుర్తింపు
## సంక్షేమంపై వెంటనే చర్యలు తీసుకోవాలి: ఆకుల సాంబరావు




**నల్లబెల్లి, (సింగిడి) :**వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన ఉద్యమకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం త్వరలో ప్రకటన జారీ చేయనున్నట్లు మంత్రులు వెల్లడించడం హర్షణీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారని, ఈ విషయాన్ని క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల ప్రకటించారని తెలి పారు. అమరుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయి తెలంగాణ తొలి దశ ఉద్యమంలో 300 పైచిలుకు మంది, మలిదశ ఉద్యమంలో దాదాపు 1200 మంది యువత ఆత్మబలిదానాలు చేసుకున్నారని సాంబరావు గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పది జిల్లాల్లో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యమం సడలకుండా కొనసాగిం దన్నారు. వంటావార్పు కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు, అసెంబ్లీ ముట్టడులు, ప్రజాప్రతినిధుల నిరసనలు, ఉద్యోగ సంఘాల భాగస్వామ్యం వంటి అనేక రూపాల్లో పోరాటం సాగిందన్నారు. పోలీసు నిర్బంధాలు, కేసులు, లాఠీచార్జీలు, తూటాలకు సైతం ఎదురొడ్డి నిలిచిన ఘనత ఉద్యమకారులదేనని స్పష్టం చేశారు.మీడియా, కళాకారుల కృషి అమూల్యం మలిదశ ఉద్యమ సమయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కవులు, కళాకారులు చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. వారి త్యాగాలు, కృషి ఉద్యమానికిబలాన్నిచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై విమర్శలుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా ఉన్న కే. చంద్రశేఖర్ రావు 1200 మంది అమరుల కుటుంబాల్లో కేవలం 500 కుటుంబాలకు మాత్రమే రూ.10 లక్షల ఆర్థిక సాయం, ఉద్యోగ భద్రత కల్పించారని, మిగిలిన కుటుంబాలు నిర్లక్ష్యం పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యమకారుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు.ప్రత్యేక కమిటీతో గుర్తింపు ఉద్యమకారుల సంక్షేమం కోసం డా. చీమ శ్రీనివాసరావు నేతృత్వంలో తొమ్మిదేళ్ల క్రితం ఫోరం ఏర్పాటు చేసి నిరంతర పోరాటం చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలలో ఉద్యమకారుల అంశం చేర్చేందుకు తమ వంతు కృషి చేసినట్లు వెల్లడించారు.ప్రతి గుర్తింపు పొందిన ఉద్యమకా రునికి 250 చదరపు గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు, నెలకు రూ.25,000 పెన్షన్, ప్రశంసాపత్రాలు, రైలు--బస్సు పాసులు అందించి తెలంగాణ స్వాతంత్ర సమరయో ధులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ నెలలోనే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆలస్యం చేయకుండా తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలోమండలా ధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్, కోశాధికారి ఓదెల రవి, కార్యదర్శి కొత్తగట్టు ప్రభాకర్, ఉపాధ్యక్షులు పల్లికొండ రవి, సామాల దేవేందర్, బత్తిని మల్లయ్య, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి ఓపీఎస్ అమలు చేయాలి




**ధర్మపురి (సింగిడి):** రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ వాయిదాల బకా యిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాధరి డిమాండ్ చేసారు. జిల్లా వ్యాప్తంగా డీఏ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు కార్యాచరణ చేపట్టారు సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల సముదాయ సమావేశంలో సీపీఎస్ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం అన్యాయమని మండిపడ్డారు.ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిల మొత్తం సుమారు రూ.1200 కోట్లకు చేరుకుందని, దీనివల్ల ఉద్యోగులు, ఉపాధ్యా యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధరల పెరుగుదల నేపథ్యంలో డీఏలు సకాలంలో అందకపోవడం వల్ల కుటుంబ పోషణే భారంగా మారిందన్నారు.ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న రూ.700 కోట్ల నిధుల్లో భాగంగా ఫిబ్రవరి నెలలో తప్పనిసరిగా సీపీఎస్ డీఏ బకాయిలకు ప్రత్యేక కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. వాయిదాల సంఖ్యను పెంచుతూ ఉద్యోగులను నిరీక్షణలో ఉంచడం తగదని, ప్రభుత్వం వెంటనే స్పష్టమైన చెల్లింపు షెడ్యూల్ ప్రకటించాలని కోరారు.అలాగే గత ఎన్నికల హామీ మేరకు పాత పెన్షన్ విధానం అయిన (ఓపీఎస్)ను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్తు అస్థిరంగా మారిందని, రిటైర్మెంట్ తర్వాత భద్రత లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపీఎస్ అమలు చేయడం ద్వారా ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.సీపీఎస్ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ ప్రసాద్, జకిలేటి శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, ప్రవీణ్, ఉమేష్, మురళి, మునీందర్, రాజు, శ్రవణ్, నవీన్, రేఖ, హేమలత, శ్రీలత, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు కానుకగా.. విద్యార్థులకు నోటుబుక్స్.



**ధర్మారం, (సింగిడి) :**మండలంలోని శాయంపేట ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి లింగంపల్లి గౌతం తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులందరికీ తన ఒక నోట్ బుక్ మరియు పెన్ను స్వీట్స్ పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకున్నాడు. తన పుట్టినరోజున చదువుకున్న స్కూల్ పిల్లల తన బర్త్డే రోజున ఏదో ఒకటి ఇవ్వాలని, ఆలోచన రావడం చాలా మంచి దని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు కాటనరసయ్య విద్యార్థులందరూ గౌతమ్ ను ఆశీర్వదించి బర్త్డే విషెస్ తెలియజేశారు.

# స్థానిక సంస్థల బలోపేతానికి వార్డ్‌సభ్యులకు రెండో విడత శిక్షణ




**అశ్వాపురం, (సింగిడి) ::**మండల కేం ద్రంలోని రైతు వేదికలో సోమవారం వార్డు సభ్య లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ముత్యాలరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులు తప్పని సరిగా శిక్షణకు హాజరై అంది స్తున్న మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామ అభివృద్ధి, పంచాయతీ రాజ్ చట్టాల అమలు, ప్రభుత్వ పథకాల సమర్థ నిర్వ హణపై అవగాహన పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలంటే వార్డు సభ్యుల పాత్ర కీలక మని ఆయన పేర్కొన్నారు.కార్య క్రమంలో యూడీసీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు మల్లేశం, తౌఫిక్‌తో పాటు ఇతర పం చాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం ద్వారా స్థానిక సంస్థల పనితీరు మరింత బలోపేతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 4-7-2026

పసికందు మృతి ఘటన

## నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ వైనాల వీరస్వామి డిమాండ్**



**నల్లబెల్లి, (సింగిడి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో చోటుచేసుకున్న దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. జాతర సందర్భంగా బహుజనులపై దాడి చేసి రెండు నెలల పసికందు మృతి చెందిన ఘటనపై హత్యానేరం నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ వైనాల వీరస్వామి డిమాండ్ చేశారు. మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లక్షలాది భక్తులు పాల్గొనే జాతరలో ప్రతి భక్తుడి వద్ద రూ.100 చొప్పున వసూలు చేస్తూ రశీదులు ఇవ్వకుండా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నించిన మహేశ్ కీర్తి, ఆమె తల్లి చంద్రకళపై దాడి చేసి దర్శనం చేయకుండా బయటకు పంపించారని తెలిపారు.ప్రశ్నించిన కీర్తి సోదరుడు గణేష్‌ను కొబ్బరికాయల గదిలో బంధించి గంటలపాటు కొందరు వ్యక్తులు దాడి చేశారని ఆరోపించారు. ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన తోపులాటలో రెండు నెలల పసికందు తీవ్రంగాగాయపడి మృతి చెందినట్లు బాధితులు పేర్కొంటున్నారని తెలి పారు. ఈఘటన మానవత్వాన్ని మించిపోయిన దారుణమని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వెంటనే హత్య కేసు నమోదు చేసి బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం తగిన సహాయం అందించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, సిపిఐ మండల కార్యదర్శి కేదాసు క్రాంతి కుమార్, సిపిఎం మండల నాయకుడు బొడిగె సమ్మయ్య, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు మాటూరి హరీష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కోడూరి పరశురామ్ గౌడ్..



**జమ్మికుంట, (సింగిడి)** వీణవంక మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన గట్టు ఐలయ్య ఇటీవల మృతిచెందగా మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశురామ్ గౌడ్. మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇటీవలగట్టు అయిలయ్య తాటి చెట్టు పైనుండి ప్రమాదవశత్తు జారీపడి మృతుడి చెందగా వారి కుటుంబ సభ్యులను సర్దార్ సర్వయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరుశరామ్ గౌడ్ప రామర్శించారు. మృతిని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించి, మృతి కి గల కారణాలను అడిగితెలుసుకున్నారు.మృతి చెందిన కుటుంబానికి పది లక్షల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి గీత కార్మికుడుకి పూర్తి స్థాయిలో సేఫ్టి మోకులు ఇవ్వాలని కోరారు. వారి వెంట జిల్లా అధ్యక్షులు బుర్ర పరుశరామ్ గౌడ్, ఉపాధ్యాక్షుడు బుర్ర నర్సయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజల్లు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు రాజారాం గౌడ్,మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మ్యాడ గోని మొగిలి, ఇల్లందకుంట ఉపాధ్యాక్షుడు మోతుకూరి శ్రీనివాస్,గీత కార్మికులు గట్టు స్వామి, గట్టు మధు, మ్యాడగోని శ్రీనివాస్,ఉయ్యాల రాజు, చింతల సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఐజకు ఫైర్ స్టేషన్ మంజూరు కొరకు

## కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత

**కలెక్టర్ సానుకూల స్పందన**




**గద్వాల ప్రతినిధి (సింగిడి):** జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం 5 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ నష్టానికి దారితీసింది. అయితే ఇలాంటి సంఘటనలు ఐజ మండలం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో చాలా అగ్ని ప్రమాదాలు జరిగాయి. కానీ ఆస్తి నష్టం జరగకుండా కాపాడలేకపో యాం. దీనికి కారణం ఐజ పట్టణంలో ఫైర్ స్టేషన్ లేకపోవడమే.ఈ ఫైర్ స్టేషన్ కోరిక లేక డిమాండ్ ఇప్పటిది కాదు కొన్ని సంవత్సరంల దగ్గర నుంచి ఐజ మండలంలోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సంఘాలు ఆవేదనతో కూడిన అభ్యర్థనలు ముఖాముఖి, వ్రాతపూర్వకంగా చాలా సార్లు కలెక్టర్ కి స్థానిక పాలకులకు తెలిపారు. ఐజ మండలం గద్వాల తాలూకాలో ఉన్నప్పటి నుండి ఐజ మండలము అలంపూర్ నియోజకవర్గంలో కలిసి ఎస్సి నియోజకవర్గం అయిన దగ్గర నుండి కూడా ప్రజలు ఈ డిమాండ్ ని కోరు తూనే ఉన్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఎన్నికలలో నిలబడిన అభ్య ర్థులు తప్పకుండా ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామని చెప్పి ప్రజల ఓట్లు వేయించుకున్నారే తప్ప నేటి వరకు వాటిని అమలుపరిచే విషయంలో వెనుకబాటు ఉందని మేము ఆవేదన పడుతున్నాం. ఐజ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఉండడం వల్ల ఐజ మండలమే కాక చుట్టూ ఉన్న మండలాలు మల్దకల్, గట్టు, వడ్డేపల్లి, రాజోలి మండలాలకు అనువుగా ఉంటుందని అధికారులు గుర్తించాలని కోరుచున్నాము.లిఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రజా సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మళ్లీ గులాబీ జెండా ఎగరేలా సమన్వయంతో పనిచేయాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**
**కొందరు నాయకులు పార్టీని విడినంత మాత్రాన పార్టీకి నష్టం లేదు.**

**కుత్బుల్లాపూర్, (సింగిడి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ గెలుపుకై చేపట్టవలసిన చర్యలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అన్నిటికంటే గొప్పదని, క్యాడర్ ముఖ్యమని, కొందరు నాయకులు పార్టీని వీడినంత మాత్రానా పార్టీకి నష్టం లేదని పేర్కొన్నారు. నాయకునితో సంబంధం లేకుండా పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపుకై ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయముతో పనిచేయడం వల్లనే గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాల ప్రజలను సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి చేశామని అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని, మూడుసార్లు




ప్రజలు వారిని ఛీ కొట్టినా బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలు లేరని మన పార్టీకి చెందిన నాయకులను ప్రలోభాలకు గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం హేయమైన చర్య అని అన్నారు.గత 12 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లతో పాటు కుత్బుల్లాపూర్ డివిజన్లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులను కల్పిస్తూ అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేస్తూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు ప్రతి నాయకులు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా పార్టీ ఉంటుందని, రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు.

గత 12 ఏళ్ల కాలంలో ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తూ, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచామని, రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే గతంలో పనిచేసిన మాదిరిగానే అదే స్ఫూర్తితో పట్టుదలగా పనిచేసి మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడేలా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి , సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కిషోర్ చారి, వివిధ కాలనీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించిన జి పి పాలకవర్గ సభ్యులు, ఎంపీడీవో

**ఆర్మూర్,(సింగిడి):** బాల్కొండ నియోజకవర్గం తిమ్మాపూర్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన జాతీయ సేవా పథకం కింద మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు, ప్రిన్సిపాల్,టి. పెద్దన్న, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మర్రిపల్లి భూపతి, అధ్యాపక బృందాన్ని సోమవారం రోజున వారం రోజులపాటు తిమ్మాపూర్ గ్రామంలో మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యపక బృందం సభ్యులు, జాతీయ సేవా పథకం కింద గ్రామంలో పలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోర్తాడ్ మండల ఎంపీడీవో,తిరుమల, స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానందం గౌడ్, వార్డు సభ్యులు, కార్యదర్శి మైపాల్, కారోబార్ సుదర్శన్ లు జాతీయ సేవా పథకంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని సన్మానించి, అభినందించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుమల, మండల ఎం.పి.ఓ.శ్రీధర్,స్థానిక సర్పంచ్ ఉప్పల నరేష్, ఉప సర్పంచ్ సదానందం గౌడ్ లు మాట్లాడుతూ, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులు, జాతీయ సేవా పథకంలో అధ్యాపకులు, కార్పొరేట్




కళాశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా, క్రీడలలో రాణించేలా కృషి చేస్తూ, మరోపక్క జాతీయ సేవా పథకం కింద విద్యార్థులు గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లాలోని కళాశాలలకు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

జాతీయ సేవ పథకంలో ఎన్ఎస్ఎస్ సమాజా సేవలో చిత్తశుద్ధితో కృషి చేయడం చిత్తశుద్ధితో గ్రామాలను అందంగా తీర్చిదిద్దడం ప్రోగ్రాం ఇన్చార్జి అధికారి, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దిగ్విజయంగా రాణించడం పట్ల వారు ప్రశంసలు కురిపించారు. ప్రోగ్రాం అధికారి మరిపల్లి భూపతి మాట్లాడుతూ, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో పలు గ్రామాలలో ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తిమ్మాపూర్ గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులపాటు వాలంటీర్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రత, పారిశుద్ధ్యం గ్రామంగా తీర్చిదిద్దునందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు విద్య, క్రీడల లో రాణిస్తూ, సమాజ సేవను గ్రామాలలో చేయడం వల్ల విలువలను పెంపొందించడం జరుగుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మరింత సేవా కార్యక్రమాలు అందించాలని వారు కోరారు. సేవలందించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలి

**నిషేధిత జాబితాల నుండి సర్వే నెంబర్లను తొలగించాలి.**
**ఎమ్మెల్యే కేపీ వివేకానందుకు వినతిపత్రం అందజేసిన పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ బృందం.**

**కుత్బుల్లాపూర్, (సింగిడి):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని నివాసముంటున్న పేద ప్రజానీ కానికి అవసరమైన విద్యుత్ మీటర్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ నియో జకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానందుకు పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్, అతని బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. వారు అందించిన వినతి పత్రంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు,కే.పీ.,వివేకానంద తో మనవి చేయునది గత 30, 40 సంవత్సరాల క్రితం వివిధ బస్తీల్లో ప్రభుత్వ, అసెండ్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో గత కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్,ప్రభుత్వాలు పట్టాలి ఇవ్వడం, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పించిందన్నారు. దశాబ్దాల కాలం గడిచిపోవడంతో కుటుంబాలు పెరిగి వాటిని రెండు, మూడు కుటుంబాలుగా విభజించుకున్న సందర్భంలో ఆ కుటుంబాల నివాసాలకు కావలసిన విద్యుత్ మీటర్లు విద్యుత్ శాఖ అధికారులు మం జూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ స్థలాలలో నిరు పేదలు నివసిస్తున్న ఆ భూముల సర్వే నెంబర్లు నిషేధిత



జాబితాలో పెట్టి రిజిస్ట్రేషన్ జరగకుండా ఉన్నాయి. ప్రభుత్వం వారి బాధలు గ్రహించి వారికి నోటరీ పై విద్యుత్ మీటర్లు మంజూరి చేసే విధంగా ప్రభుత్వం ఇచ్చిన జీవోలు సవరించాలని కోరారు. సాయిబాబా నగర్, సూరారం కాలనీ, వాజ్పేయి నగర్, శివాలయం నగర్, కృష్ణానగర్ మొదలగు బస్తీల ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరుపేద నివసిస్తున్న గృహాలకు అవసరమైన విద్యుత్ మీటర్లు మంజూరు చేయకపోవడంతో ఒకటే మీటర్ పై రెండు మూడు కుటుంబాలు కలిసి ఉన్న ఒక్క విద్యుత్ మీటర్ను వినియోగించుకోవడంతో విద్యుత్ యూనిట్లు అధికమై భారీ స్థాయిలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయని, కొన్ని సందర్భాలలో వోల్టేజ్ సమస్యలతో విద్యుత్ మీటర్లు సైతం కాలిపోతున్నాయని వినతి పత్రంలో వివరించారు. ప్రభుత్వం భూమిలో 75% సర్వే నంబర్లు ఇల్లు నిర్మించుకున్నట్లయితే అట్టి సర్వే నెంబర్లు నిషేధిత జాబితాల నుండి తొలగించాలని లేనిచో 59,166 జీ ఓ ద్వారా కన్వెన్షన్ డి డి చేయాలని తెలిపారు. 25 సంవత్సరాల నుంచి జీవిస్తున్న వారికి నేటికీ విద్యుత్ మీటర్లు మంజూరు చేయమని విద్యుత్ శాఖ అధికారులు చెప్పడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఉచిత బస్సు, కరెంటు, డబ్బులు వసూలు కొరకా ప్రభుత్వం బీద వారి పైన ఉక్కు పాదమా అర్థం కావడం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్న నిరు పేదలపై రాష్ట్ర ప్రభుత్వం కనికరం చూపేలా అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని వివిధ బస్తీలకు చెందిన ప్రజలు, కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందు మాట్లడుతూ, సంబంధిత అధికారులతో, చర్చజరుపుతానని, కానిచో, అసంబ్లీ లో చర్చిస్తానని భరోసా ఇచ్చినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,పర్యావరణ ప్రేమికుడు,కోల రవీందర్ ముదిరాజు గారు, కె, సంధిప్ కుమార్ గోపాలరెడ్డి, శేషు, గణపతి, యల్, కృష్ణ, పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి

## రైతులకు నీరును అందిస్తాం

**ఆత్మ కమిటీ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య**

**సిద్దిపేట (సింగిడి):** రానున్న రోజుల్లో మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా సస్యశ్యామలం చేయబోతున్నామని. దాదాపుగా లక్ష ఆరువేల ఎకరాలకు నీరును అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని కాలువల విషయంలో కూడా ఇప్పటికే ప్రభుత్వం ద్వారా డబ్బులు కూడా విడుదల చేయడం జరిగిందని. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అయితే హుస్నాబాద్ ప్రాంతం పాడి పంటలతో సుభిక్షం కాబోతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన మాటని నిలబెట్టుకునే విధంగా ముందుకు వెళ్తున్నారు అని ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.



# ముస్లిం సమాజాన్ని తప్పు తోవా పట్టిస్తే సహించేది లేదు




**సిద్దిపేట(సింగిడి):** సిద్దిపేట ముస్లిం సమాజాన్ని ఎవరైనా తప్పు దారి పట్టిస్తే సహించేది లేదని సిద్దిపేట తంజీమ్ సుప్రీం బాడీ ప్రధాని కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ హెచ్చరించారు. సోమవారం సిద్దిపేట తంజీమ్ హజ్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ తంజీమ్ 414/2010 రిజిస్ట్రేషన్ రద్దు అయిపోయిందని దానికి బదులు 284/2023 రిజిస్ట్రేషన్ అమలులోకి ఉంటుందన్నారు. సిద్దిపేట ప్రజలు కొంతమంది చేప్తున్నట్టుగా వారి మాటలను పరిగణలోకి తీసుకోవద్దన్నారు. తంజీమ్ షాపింగ్ కాంప్లెక్స్ లలో కిరాయికి ఉన్న వారు తమ కిరాయి ను సిద్దిపేట తంజీమ్ కమిటీ హజ్ హౌస్ లో చెల్లించాలన్నారు. ఫయాజ్, మహమూద్ అలాగే వారితో ఉన్నవారు ఎవరు కూడా కిరాయి వసూలు చేయడానికి వీల్లేదని సిద్దిపేట కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్న విషయాన్నీ కిరాయి దారులు గమనించలని సూచించారు. వారికి ఎవరు కిరాయి ఇచ్చిన ఇచ్చిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. తమపై ఆరోపనులు చేస్తున్న వారి వద్ద కమిటీ కి చెందిన ఎలాంటి డాక్యుమెంట్స్ కాని, బ్యాంకు అకౌంట్స్ కాని లేవని వారు తంజీమ్ గురించి మాట్లాడడం అవివేక చర్య అన్నారు. కొంతమంది యువతను వెనుక వేసుకొని వారిని తప్పుతోవ పట్టిస్తు వారి జీవితాలను నాశనం చేయొద్దని హితవు పలికారు. ముస్లిం మత పెద్దలు 1950 లో స్థాపించిన తంజీమ్ను కొంతమంది తమ స్వార్థం కోసం అభాసూ పాలు చేస్తున్నారన్నారు...ఇలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. సమావేశం లో సిద్దిపేట తంజీమ్ కమిటీ అధ్యక్షుడు జియావుద్దీన్ అసిఫ్, సుప్రీం బాడీ సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ

## చేయాలని వినతిపత్రం అందచేత




**కమలాపూర్ (సింగిడి):** మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో గతప్రభుత్వంలో పూర్తికాబడ్డ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులువిద్యుత్ , నీటి ,రోడ్ల సౌకర్యం కల్పించి గ్రామం లోని అర్హులైన నిరు పేదలబ్ధిదారులకు పంపకాలు చేయాలని కోరుతూ సోమవారం గ్రామ సర్పంచ్,పాలకవర్గం,హనుమకొండ అడిషనల్ కలెక్టర్ కలిసి వినతి పత్రం అందచేసినట్లుతెలిపారు. అదేవిధంగా ఆర్ డి ఓ ,తహశీల్దార్, ఎంపీడీఓ లకు కూడా వినతి పత్రంఅందచేసినట్లు తెలిపారు. అధికారులు సానుకూ లంగా స్పందించారని తెలిపారు.త్వరలోనే టెండర్లు పిలిసి పనులు పూర్తి చేస్తామని తెలిపినట్లు వారుతెలిపారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణి కూడాప్రారంభిస్తా మని అధికారులు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లోసర్పంచ్ కదురు కవిత తిరుపతి , మాజీ సర్పంచ్ లు ఏలిమీ కుమారస్వామి,పోరండ్ల రజిని రమేష్, ఇనుగాల కిరణ్మయి విజయ్, ఉప సర్పంచ్ తాడేమ్‌రాజేందర్ ,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ రమేష్ , వార్డుసభ్యులు ఇనగాల లతా కృష్ణ, చేనుమల్ల సాంబరాజు, బత్తిని కవిత రవి, కుసుంబకిషన్ రావు, ఇంగే శాంతమ్మ వీరేశం, మల్యాల రజనీకర్ , రావుల వాణి వెంకటేష్,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులపై

## తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** రెవెన్యూ శాఖలో పెండింగ్‌లోఉన్న భూ భారతి దరఖాస్తుల పై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించా లని, రాబోయే వారంలోగా పూర్తి స్థాయిలో దరఖాస్తుల పరిష్కా రమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారంకలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి పెండింగ్ దరఖాస్తులస్థితిగతులపై అన్ని మండలాల తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాజిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా 60రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తహసీల్దార్ లు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగ తిన పరిష్కరించాలని పేర్కొన్నారు.రాబోయే వారంలోగా"జీరో పెండెన్సీ" లక్ష్యంతో పనిచేయాలని, దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆయనసూచించారు. పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయంపర్యవేక్షిస్తుం దని, ఫైళ్ల కదలికపై నిరంతరం మానిటరింగ్ ఉంటుందని తెలిపారు. కొన్ని మండలాల నుంచి ఆన్‌లైన్లో ఫైల్స్ తమ వద్దకివస్తున్నాయని, కాని భౌతిక ఫైళ్లు కార్యాలయాలకు చేరడం లేదని, ఈ అంశంపైప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచిం చారు.అలాగే కొత్తమండలాల్లో తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి వీలైనంతత్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్ ఐ ఆర్ లో భాగంగామ్యాపింగ్ ప్రక్రియలో వెంకబడిన మండలాల్లో త్వరగా పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఏఓ బానుప్రకాష్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ వెంకటరమణ బదిలీని వెనక్కితీసుకోవాలి: ఎమ్మార్పీఎస్



**రాజేంద్రనగర్, (సింగిడి):** ప్రొఫెసర్ వెంకటరమణ పశు పరిశోధన స్థానం మామునూరు, విభాగ అధిపతిగా పనిచేస్తున్న ఇతన్ని ఏ కారణం లేకుండా తప్పుడు ఆరోపణ చేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ లేకుండానే బదిలీ చేయడం జరిగింది. ఆచార్యుడిగా ఉన్నత పదవిలో ఉన్న ప్రొఫెసర్ కి కేవలము కుల వివక్షత చూపడానికే యూనివర్సిటీ తీసుకున్న నిర్ణయమని భావించి, తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పిఎస్ ప్రెసిడెంట్, రమణ,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్, సంఘ నాయకులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, హార్టికల్చర్, వెటర్నరీ ప్రొఫెసర్లు, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్. ఆర్ యస్. ప్రసన్నకుమార్, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ కాలర్ ప్రెసిడెంట్ చిరూకూరి రాజు, రాష్ట్ర నాయకులు కలిసి తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతిని కలిసి సమాచారము తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఆయన 26 సంవత్సరాలుగా సర్వీస్ లో,20 సంవత్సరాలు రిమోట్ ఏరియాలో పనిచేసే మరల పనిష్మెంట్ ఇవ్వడం లాగానే కోరుట్ల కి బదిలీ చేయడం ఇది ఒక కుల వివక్షత లాగానే భావిస్తున్నామని, ఈ అన్యాయానికి ఉద్యోగ సంఘాలు ఆవేదనను వ్యక్తం చేస్తూ మరల అక్కడే కొనసాగించాలని లేదా హైదరాబాద్ కి ట్రాన్స్ఫర్ చేయాలని, ఆచార్యుడికి తగు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ విషయంపై ఉపకులపతి స్పందించి, నిర్ణయాన్ని పునః పరిశీలిస్తామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

# శుభ్రతయే దైవం అని నమ్మిన వారు సంత్ గాడ్గే బాబా.. పాగర్తి సుధాకర్..!



**పాలేరు (సింగిడి):** నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జన్మదిన శు భాకాంక్షలు మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త, సన్యాసి. అమరావతి జిల్లాలోని శేన్‌గావ్‌లో జన్మించిన సంత్ గాడ్గే బాబా అసలు పేరు దేబుజీ. సమాజంలో మూఢనమ్మకాలు, అంటరానితనం, అపరిశుభ్రతపై పోరాడుతూ, ప్రజలకు సేవ చేయడమే దేవుని పూజ అని బోధించిన నిస్వార్థ జీవి అని అన్నారు ఆయన నిరాడంబర జీవితాన్ని గడిపారనీ ఎప్పుడూ చేతిలో చిప్ప, తల మీద చిరిగిన గుడ్డతో కనిపించేవారనీ ఆయన జీవిత చరిత్ర చెపుతుందని అన్నారు కుల వివక్షకు, మూఢనమ్మకాలకు, జంతు బలులకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. శుభ్రతయే దైవం"అని నమ్మి, గ్రామాల్లో వీధులను స్వయంగా ఊడ్చేవారనీ , పేదల కోసం ఆశ్రమాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, సదావర్తనాలు ఏర్పాటు చేశారు. అమరావతిలో శివాజీ విద్యాప్రసారక్ సంస్థకు ఆయన విశేష కృషి చేశారని అన్నారు మానవ సేవయే మాధవ సేవ అని నమ్మిన గాడ్గే బాబా, చదువు, పరిశుభ్రత, మరియు కష్టపడి పనిచేయడం అనే మూడు సూత్రాలను ప్రజలకు నూరిపోశారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆయన గౌరవార్థం అమరావతి విశ్వవిద్యాలయానికి సంతోష్ గాడ్గే బాబా అమరావతి విశ్వవిద్యాలయం' అని పేరు పెట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కారదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ మూడు రమేష్, గురజాల వీరబాబు, గేల్లా నాగసాయి తదితరులు పాల్గొన్నారు.



# నాగబంధం గ్రాఫిక్స్ హైలెట్

## కథా కథనంలో కనిపించని పట్టు



ఓ అనాథ అయిన రుద్ర (విరాట్ కర్ణ)ను పద్మమ్మ (శరణ్య) చేరదీసి సొంత కొడుకులా పెంచుతుంది. తన చెల్లెలి (సోనియా సింగ్) పెళ్లిని రాజు అనే యువకుడితో ఘనంగా చేయాలని రుద్ర అనుకుంటాడు. సరిగ్గా పెళ్లి సమయంలో రంగనాథ స్వామి ఆలయంలోని బ్రహ్మకమలం కోసం రుద్ర కుటుంబంపై జుల్ఫికర్ అలీ (రిషబ్) దాడి చేస్తాడు. ఈ ప్రమాదంలో రుద్ర ఫ్యామిలీలోని అందరూ చనిపోతారు. వేల ఏళ్లుగా రంగనాథ స్వామి ఆలయంలో పూజలందుకుంటున్న బ్రహ్మకమలంతో రుద్రకు ఉన్న సంబంధం ఏమిటి? ఆ బ్రహ్మకమలాన్ని దొంగతనం చేయాలని ఆర్కియాలజిస్ట్ ప్రభాకర్ (జగపతిబాబు)తో పాటు అతని కూతురు పార్వతి (నభా నటేష్) ఎలాంటి ప్రయత్నాలు చేశారు? ఆలయంలోని బ్రహ్మకమలం, గరుడ మంత్రాలతో పాటు నాగబంధం గ్రంథం సాయంతో అమరత్వం పొందాలని జుల్ఫికర్ అలీ, భైరాగి (గరుడ రామ్) ఎలాంటి మారణహోమానికి పాల్పడ్డారు? కైలాస పర్వతంలోని విరాటస్వామి ఆలయంలోని ఓ గదిలో ఉన్న రహస్యం ఏమిటి? 17వ శతాబ్దంలో హిందూ దేవాలయాలను దోచుకున్న అబ్దాలీని నాగసాధువు ఎలా నిలువరించాడు? అన్నదే నాగబంధం మూవీ కథ.



సినిమా నిర్మాణ దశ నుంచే తెలుగు ఆడియెన్స్‌లో ఎంతో ఆసక్తిని రేకెత్తించిన చిత్రం నాగబంధం. భారీ గ్రాఫిక్ హంగులతో విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. డివైన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరోగా నటించగా, అభిషేక్ నామా దర్శకత్వం వహించారు. భారీ అంచనాలతో ఈ సినిమా శుక్రవారం విడుదలై ప్రేక్షకులను మెప్పించింది.

# ఎఐ సాయంతో డీప్‌ఫేక్ చిత్రాలు

## బాంబే హైకోర్టును ఆశ్రయించిన ప్రీతిజింతా



బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింతా బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వాడి సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రాలు, మార్ఫింగ్ చేసిన అసభ్యకర కంటెంట్‌కు వ్యతిరేకంగా ఆమె కోర్టుకు వెళ్లింది. ఈ కంటెంట్‌ను ఇంటర్నెట్ నుండి పూర్తిగా తొలగించేలా అత్యవసర ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోర్టును కోరారు.

ఇక ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మాధవ్ జామదార్.. కంటెంట్‌ను వెబ్‌సైట్ల నుండి తొలగించడానికి ఒక సులువైన విధానాన్ని రూపొందించాలని ఇరు పక్షాలకు సూచించింది. కాగా దీనిపై తదుపరి విచారణ జూలై 6న జరగనుంది. ప్రీతి జింతా దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో గూగుల్, మెటా వంటి సోషల్ మీడియా సంస్థలతో పాటు డొమైన్ నేమ్ రిజిస్ట్రార్లను ప్రతివాదులుగా చేర్చారు. నటి తరఫు సీనియర్ అడ్వకేట్ వెంకటేష్ ధోండ్ వాదనలు వినిపిస్తూ.. రోజురోజుకూ ఈ డీప్‌ఫేక్స్ నాణ్యత పెరుగుతోందని, అందువల్ల తక్షణమే సదరు లింకులను తొలగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మరోవైపు గూగుల్, మెటా సంస్థల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ.. వివాదాస్పద లింకులను తొలగించడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే సాధారణ చట్టబద్ధమైన కంటెంట్‌ను ముందస్తుగా పర్యవేక్షించి బ్లాక్ చేయాలనే నిబంధనలు విధించవద్దని కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. సాధారణ కంటెంట్‌కు ఇబ్బంది లేకుండా, కేవలం అభ్యంతరకర లింకులను మాత్రమే తొలగించేలా ఒక ప్రాక్టికల్ ప్రోటోకాల్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు.

## ఆసక్తికరంగా సాగిన

# రావు బహదూర్

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు వెంకటేశ్ మహా. ఇప్పుడాయన సత్యదేవ్‌తో కలిసి చేసిన ప్రయోగాత్మక చిత్రం 'రావు బహదూర్'. దీనికి మహేశ్‌బాబు స్వయంగా సమర్పకుడిగా వ్యవహరించడం.. ఇందులో సత్యదేవ్ భిన్న గెటప్పుల్లో కనిపించనుండటం.. టీజర్, ట్రైలర్లు ఆసక్తిరేకెత్తించేలా ఉండటంతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలేర్పడ్డాయి. 1968 – 1991 మధ్య కాలంలో సాగే కథ ఇది. రామప్ప రావు బహదూర్ (సత్యదేవ్) ఓ రాజవంశీకుడు. కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ జీవిత చరమాంకంలో ఉంటాడు. అతను కొన్ని నెలలకు మించి బతకడని డాక్టర్లు చెప్పినప్పటికీ.. వాళ్ల అంచనాల్ని తలకిందులు చేస్తూ నిక్షేపంగా జీవిస్తుంటాడు. అయితే, తీవ్రమైన మానసిక రుగ్మతలతో సతమతమవుతుంటాడు. ముఖ్యంగా అతన్ని ఓ అనుమానం పెనుభూతంలా పట్టిపీడిస్తుంటుంది. దాన్ని తీరిస్తే చాలు.. సంతోషంగా ప్రాణం వదిలేస్తానని తన మిత్రుడు, వ్యక్తిగత వైద్యుడు ఆచారి (వికాస్ ముప్పాల) దగ్గర మాట తీసుకుంటాడు. మరి అతనికున్న ఆ అనుమానమేంటి? దానివల్ల అతని చుట్టూ ఉన్న వాళ్లని ఎన్ని రకాలుగా ముప్పతిప్పలు పెట్టాడు? అసలు రామప్ప గతమేంటి? రేణుక (దీపా థామస్)తో ప్రేమ, పెళ్లి ప్రయాణం ఎలా సాగింది? ఆమెకి దూరంగా రామప్ప ఒంటరిగా జీవించడానికి వెనకున్న కారణమేంటి? అన్నది సినిమా కథ.






### మా ఇంటి బంగారం

# ఓ మంచి సినిమా

## సమంతకు కంగ్రాట్స్ చెప్పిన లెనిన్ అఖిల్

అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్'. ఈ సినిమా జులై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు అఖిల్. ఇక చిత్ర ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ తాజా ఇంటర్వ్యూలో ఆయన టాలీవుడ్ రీసెంట్ ఇండస్ట్రీ హిట్ 'మా ఇంటి బంగారం' సినిమా గురించి అందులో సమంత నటన గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'లెనిన్' ప్రమోషన్స్ బిజీ వల్ల తాను ఇంకా 'మా ఇంటి బంగారం' సినిమా చూడలేదని, కానీ ఆ చిత్ర ట్రైలర్ చూశానని అఖిల్ వెల్లడించారు. ట్రైలర్ వైబ్ అద్భుతంగా ఉందని, చూసినప్పుడే ఇది కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని తనకు అనిపించిందని చెప్పారు. ఒక మంచి ఇంటికి కోడలిగా వెళ్లి, ఆ కుటుంబ సభ్యులందరితో బంగారం అనిపించుకోవాలనే చక్కటి ఫ్యామిలీ ఎలిమెంట్‌కు పవర్‌ఫుల్ యాక్షన్‌ను జోడించి సినిమాను చాలా కొత్త కాన్సెప్ట్‌తో, సహజంగా తెరకెక్కించారని ఆయన ప్రశంసించారు.

# హృత్రిక్, సుసానే విడాకులు



### భరణంగా 400 కోట్లు అంటూ వైరల్

హృతిక్ రోషన్, సుసానే ఖాన్ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. విడాకుల తర్వాత సుసానే రూ. 400 కోట్ల భరణం డిమాండ్ చేశారనే వార్తలు వైరల్ అయ్యాయి. వాటిపై ఆమె సోదరి ఫరాఖాన్ తాజాగా స్పందించారు. ఈ విడాకులు ఇరువర్గాల అంగీకారంతోనే జరిగాయని.. ఇప్పటికీ రెండు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. హృతిక్ సుసానే విడాకులపై సోషల్ మీడియాలో, బయటా పెద్ద రచ్చ జరిగింది. వారి వ్యక్తిగత జీవితంపై చాలా మంది రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కానీ, వారిద్దరూ ఆ క్లిష్ట పరిస్థితిని ఎంతో గౌరవప్రదంగా, హుందాగా ఎదుర్కొన్నారు. ఇక.. సుసానే రూ. 400 కోట్ల భరణం తీసుకున్నారన్న వార్తల్లో నిజం లేదు. భరణం తీసుకుని ఆమె మరింత ధనవంతురాలయ్యారని కామెంట్స్ చేస్తున్నారు. అవి చూసి నా మనసు ఎంతో బాధపడుతోంది. ఆ వార్తలు పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు. దీంతో ఈ వార్తలకు బ్రేక్ పడింది. హృతిక్ రోషన్, సుసానే ఖాన్ డిసెంబర్ 2014లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు (రెహాన్, హ్రిదాన్) ఉన్నారు. విడాకులు తీసుకున్నప్పటికీ.. తాము మంచి స్నేహితులుగా ఉంటూ తమ పిల్లల బాధ్యతలను చూసుకుంటున్నట్లు హృతిక్ తెలిపారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737